1
నవతెలంగాణ
నల్లగొండ
ఆదివారం | ఏప్రిల్ 21 , 2024 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొత్తపెల్లి సాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 5000 ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిగి రెడ్డి రంగారెడ్డి, కొత్త పెల్లి సైదులు, కొప్పు సత్తయ్య గౌడ్, జిల్లా బాబు, జిల్లా ప్రభాకర్, మాగి సైదులు, జిల్లా వెంకన్న రాజు, చంటి, నాగరాజు, రాములు, వెంకన్న, శీను, కార్తీక్, గోపి పాల్గొన్నారు.

10వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఊదరి సంజీవ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఈ విషయం ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి చరవాణిలో సమాచారం ఇవ్వగానే వెంటనే స్పందించి సంజీవ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న కొండూరు మాజీ ఉపసర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జువ్వి నరసింహ , తదితరులు పాల్గొన్నారు.



ఎర్రజెండా పాలన కోసం...
ప్రజలు ఎదురుచూస్తున్నారు

- గత ఎర్రజెండా చరిత్రను పునరావృతం చేయాలి
- జహంగీర్ నామినేషన్ ర్యాలీతోనే సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు ఖాయమైంది
- 22న మునుగోడు నియోజకవర్గం లో అభ్యర్థి పర్యటనను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చేందుకు బూజో పార్టీలు ప్రజలకు డబ్బు, మద్యంతో ప్రలోభ పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండా పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోని మాట్లాడుతూ సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ నామినేషన్ ర్యాలీతోనే గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే ఎర్రజెండ చరిత్రను పునరావృతం చేయడానికి కార్మికులు కర్షకులు నడుం బిగించి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎర్రజెండా కు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు గ్రామ గ్రామాన ఎర్రజెండా చేసిన పోరాటాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ రైతంగ సాహిత పోరాటంలో కమ్యూనిస్టులు వీరవచిత పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణాలను అర్పించారని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో నవభారత నిర్మాత జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక ఓట్లు సాధించి , గెలిచిన వ్యక్తి రావి నారాయణరెడ్డి అని అన్నారు. అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల పాత్ర ఏందో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు . నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే పార్టీ ఒక ఎర్రజెండానే అని అన్నారు. ఈనెల 22న మునుగోడు నియోజకవర్గం లోని మునుగోడు , బోడంగిపర్తి , తస్కని గూడెం , చండూరు , అంగడిపేట , బంగారిగడ్డ , ధోని పాముల , నెర్మట , కొండాపురం , తెరటుపల్లి , గట్టుప్పల , వెల్మ కన్నె , కొంపెల్లి , కల్వకుంట్ల గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , యట యాదయ్య , సాగర్ల మల్లేష్ , కట్ట లింగస్వామి పాల్గొన్నారు..

కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ..
సంఘటితంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ- నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సంఘటితంగా పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా నకరేకల్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలలో అనుసరించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్లమెంటు ఎన్నికల నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జీ వెంకటరమణ, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, టీపీసీసీ మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, నాయకులు బచ్చుపల్లి గంగాధర్, పన్నాల రాఘవరెడ్డి, గాజుల సుకన్య, యాస కరుణకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్

మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్ , కౌన్సిలర్లు బెలిసత్తయ్య, రేముడాల లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు రక్షణ

చిట్యాలటౌన్ : ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువల పనులు, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలో శనివారం రాత్రి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి వేముల వీరేశం ముందుగా కనకదుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన సభయాయన దేశంలో నరేంద్ర మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని, గుజరాత్ రూమ్‌గా మారుస్తారని అన్నారు పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషిచేసి నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశంకు వచ్చిన మెజారిటీని తీసుకురావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్‌చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో

పదేండ్లలోబీజేపీచేసిందేమీలేదు : ఎమ్మెల్యే

నార్కట్ పల్లి : పది సంవత్సరాల కాలంలో బిజెపి మోడీ ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందిందే తప్ప తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా నల్లగొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చామాల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుతో భువనగిరి అభివృద్ధి జరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పేదోళ్ల ఖాతాల్లో 15 లక్షల రూపాయలు వేస్తామన్న హామీ ఇప్పటికి నెరవేరలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,, మాజీ జెడ్పిటిసి అలుగుబిల్లి రవీందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ ఎంపీపీ తాపత్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్లు స్రవంతి, కొండయ్య, నాయకులు స ట్టు సత్తయ్య భరత్, బండ సాగర్ రెడ్డి, అమృత రెడ్డి, భూపాల్ రెడ్డి, వేముల నరసింహ, ఎండి సర్వర్ అలి పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -మిర్యాలగూడ

టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాపట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఏప్రిల్నెల లో అంబేద్కర్ జ్యోతిరావుఫూలే, జగజీవన్ రామ్ పుట్టిన నెల లోనే జన్మించిన బాబు ఆ మహాత్ముల అడుగుజాడల లో జీవితా న్ని మలుచుకున్న మహా నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న, టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉప్పలపాటి గోపాల కృష్ణ ,రాష్ట్ర దళిత అధికార ప్రతినిధి నూక పంగు కాశయ్య, రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు ఏచూరి అనంతరాములు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా సైదులు, పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు రావిరాల నాగేందర్, పోట్ల శంకర్ రావు, గర్దాస్ ప్రభాకర్, సజ్జల వెంకట్ రెడ్డి, అనుముల సైదులు, బొల్లెద్దు నవీన్, శోభనద్రి పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే విధంగా చామల గెలుపు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ- మునుగోడు

భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి గెలుపు తీర్పు చరిత్రలో నిలిచిపోయే విధంగా 4 లక్షల మెజార్టీతో ప్రజలు తీర్పు ఉన్నారని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ నాయకులు , మాజీ వార్డ్ మెంబర్ బోయే సతీష్ బీఆర్ఎస్ కు రాజీనామా చేసి ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు భువనగిరి లో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవున్నట్లు ఆయన తెలిపారు . నామినేషన్ అనంతరం భువనగిరి లో నిర్వహించే భారీ ర్యాలీ కి భువనగిరి పార్లమెంటు పరిధిలోని అన్ని కాంగ్రెస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా భారీ ర్యాలీని విజయవంతం చేసేందుకు తండోపతండాలుగా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందించిన హరికృష్ణ

నవతెలంగాణ -చిట్యాల టౌన్

గురుకుల ప్రవేశపరీక్షలల్లో విజయం సాధించిన మండలంలోని వట్టిమర్తి గ్రామ విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ శనివారం అభినందించారు. వట్టిమర్తి గ్రామం నుంచి 16మంది పరీక్ష రాయగా అందులో 14మంది విద్యార్థులకు సీట్లు సాధించడం అభినందనీయమన్నారు.

ఏడుగురు అభ్యర్థులు పది సెట్ల నామినేషన్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

లోకసభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా మూడవ రోజైన శనివారం నల్గొండ పార్లమెంటు నియోజకవర్గానికి 7 గురు స్వతంత్ర అభ్యర్థులు 10 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారం. స్వతంత్ర అభ్యర్థులుగా వరుసగా కుక్కల వెంకన్న ఒక సెట్ నామినేషన్, పాలకూరి రవి ఒక సెట్ నామినేషన్, పాలకూరి రమాదేవి ఒక సెట్ నామినేషన్, పనస వెంకటేశ్వర్లు రెండు సెట్లు నామినేషన్, గంగిరెడ్డి కోటిరెడ్డి రెండు సెట్లు నామినేషన్, తండు ఉపేందర్ గౌడ్ రెండు సెట్లు నామినేషన్,మారం వెంకట్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ లను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు వీరు నామినేషన్ పత్రాలను అందించారు.



తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రైతు వేదికలో గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం, పంచాయతీరాజ్,ఉపాధి హామీ, విద్యాశాఖ, ఐకెపి శాఖలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిన ప్రస్తుత తరుణంలో ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా పైపులైన్ల, చేతి పంపుల మరమ్మతులతో పాటు గేట్ వాల్స్ ఏర్పాటు చేసుకొని నీటి వృథాను అరికట్టేందుకు సమన్వయంతో అవసరమైనచర్యలు చేపట్టాలన్నారు. అవసరమున్న చోట రైతుల నుండి అద్దె బోర్లతో తాగునీటి సమస్యను తీర్చాలన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనందున జాబ్ కార్డు కలిగి అడిగిన ప్రతికూలికి పనులు కల్పించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలకు పని ప్రదేశంలో మంచినీటి వసతి, ఓఆర్ఎస్ పాకెట్లు, చలువ పందిళ్లు వేయాలన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులు తరచూ సందర్శించి కొనుగోలు సవ్యంగా జరిగేలా చూడాలన్నారు. విద్యా శాఖ కార్యక్రమాలపై సమక్షిస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాల ఏకరూప దుస్తులను కుట్టించి పాఠశాలల పునః ప్రారంభం నాటికి అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కే.మురళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అ దనపు సహాయ సంచాలకులు, నవీన్ కుమార్, ఎంపీడీవో శేషగిరి, ఏఈలు.. ఎంపీ ఓ పద్మ, ఏపీవో కళావతి, ఏపీఎంలు శేషయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సైదులు కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీ సీఈఓ

నల్లగొండడెస్క్ : దామరచర్ల మండలంలోని తిమ్మాపురం యూపీఎస్‌లో గణితం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న నకిరేకంటి సైదులు పాఠశాలకు వస్తుండగా మండలం బొత్తలపాలెం వద్ద శనివారం జరిగిన ప్రమాదంలో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి మిర్యాలగూడ ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాన్ని సందర్శించారు.మృతుని కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, దిలావర్పూర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సైదానాయక్, పీఆర్టీయూ జిల్లా నాయకులు గుడిపాటి కోటయ్య, దామరచర్ల బాధ్యులు మందులఅశోక్, సైదిరెడ్డి, వెంకటరెడ్డి, రవీందర్, కుర్రభిక్షం, హరి, శ్రీనివాస్, ఉపాధ్యాయసంఘాల నాయకులు నక్కనాగరాజు, శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు.

22న కొండమల్లేపల్లి,పీఏపల్లి మండలాల్లో రోడ్ షో

- అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లోకి వెళ్లాలి
- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ- దేవరకొండ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి రోడ్‌షో ను ఈనెల 22న కొండమల్లేపల్లి, పీఏపల్లి మండలాలలో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మలికార్జున్ రెడ్డి తెలిపారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగిన పీఏపల్లి, కొండమల్లేపల్లి మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆమర మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత ఉందన్నారు.ఈనెల 22న కొండమల్లేపల్లి, పీఏపల్లి మండలాలలో జరిగే రోడ్డు షోలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రజలకు ఉపయోగం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.వాస్తవానికి పొలాలు ఎండి రైతులు ఇబ్బందులు పడుతుంటే అవి పట్టడం లేదు అన్నారు.రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 218 మంది రైతులు చనిపోయారు.ప్రజలకుచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు డ్రామాలు మొదలు పెట్టారన్నారన్నారు. పంట ఎండిన ఎకరానికి 25 వేల చొప్పున పరిహారం ఇవ్వాలి డిమాండ్ చేశారు.రుణమాఫీ చేయకపోవడం వాళ్ళ రైతులకు కొత్తగా రుణాలు దొరకడం లేదన్నారు. రూ. 500 బోనస్ ఇవ్వడం లేదని,60 ఎండ్ల దుర్మార్గం పాలన చేస్తే ఫ్లోరోసిస్ అవతరించిందన్నారు. 40 లక్షల ధాన్యం పండించి దేశానికి నల్లగొండ ధాన్యగారం అయ్యిందన్నారు .ఓటు వేయించుకుని అబద్ధపు పాలన చేస్తున్నారని 420 హామీల పై మోసం చేశారన్నారు .ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వేలుగురి వలపు రెడ్డి,రమావత్ డస్రు,రేటినేని ముత్యపు రావు,సిరానవడా శ్రీను,రమావత్ తూలిసిరామ్, మాదా సుధాకర్,స్వామి,కిషన్,తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండలంలోని బొత్తలపాలెం సెంటర్‌లో బైక్‌ను ఆటో శనివారం ఢీకొట్టింది.అదే సమయంలో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్ గమనించి కారు ఆపి దిగివచ్చి దగ్గర ఉండి క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఎక్కించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి సమాచారం ఇవ్వమని చెప్పారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.



ఈవీఎంలను కట్టుదిట్టమైన భద్రత : డీఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

నియోజకవర్గం పరిధిలో లోక్సభ ఎన్నికల నిర్వహణకు గాను ఎన్నికల కమిషన్ అందజేసిన ఈవీఎంలకు భారీ భద్రత నడుమ పర్యవేక్షిస్తున్నట్టు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈవీఎంలు భద్రపరిచే గదిని శనివారం ఉదయం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటుగా కేంద్ర భద్రత బలగాల తో 24 గంటల పాటు.. రక్షణ కల్పిస్తున్నామన్నారు. ఆయన వెంట ఆర్ఐ సత్యనారాయణ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్లు దాఖల సమయంలో రాజకీయ అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నడుచుకోవాలని జిల్లా ఎస్పీ చందనా దీప్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీల తరుపున అభ్యర్థులు నామినేషన్ల దాఖలు ఊరేగింపు కార్యక్రమం కొరకు అనుమతి పొందాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందుగా పోలీసు శాఖ అధికారులకు సమాచారం అందించాలి, అభ్యర్థి అనుమతి పొందిన వాహనాలు మాత్రమే వాడాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థి నామినేషన్ దాఖలు ఊరేగింపు సమయంలో ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని, కుల, మత, ప్రాంత, వర్గ విబేధాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడరాదు అన్నారు. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగిచుటకు సంబంధిత అధికారుల నుండి అనుమతి పొందాలని తెలిపారు. నామినేషన్ సమయంలో రాజకీయ పార్టీల అభ్యర్థులు ,ఎవరైనా తప్పుడు అఫిడవిట్ ను సమర్పించొద్దని పేర్కొన్నారు.

పుష్కరఘాట్‌ను శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

నాగార్జునసాగర్ హైలాన్‌కాలనీలోని వీఐపీ శివాలయం పుష్కరఘాట్‌లో పండుగలు, పిండ ప్రదానానికి వదిలేసిన వ్యర్థాలతో కంపు కొడుతోంది. డ్యామ్‌లోకి నీటిని రివర్సిబుల్ పంపింగ్ చేయుటకు టెయిల్‌పాండు బ్యాక్ వాటర్ నిలువ ఉండేది. నాలుగైదు రోజులుగా బ్యాక్‌వాటర్ మొత్తం దిగువకు విడుదల చేయడంతో పుష్కరఘాట్‌లో నీటినిలువ లేకుండా పోవడంతో వదిలేసిన వ్యర్థాలతో కంపుకొడుతున్న నేపథ్యంలో స్పందించిన మున్సిపల్ కమిషనర్ శనివారం మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సహాయంతో శుభ్రం చేయించారు.



నేడు కరెంట్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు కరెంటు సరఫరా నిలిపి వేస్తున్నట్లు మిర్యాలగూడ టౌన్ 1, కె. వెంకట్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వై జంక్షన్ సబ్ స్టేషన్ ఆర్ సి గూడెం 11 కెవి లైన్ కు సంబంధించిన ఫీడర్ ఆదివారం ఉదయం 7-30 గంటల నుండి 10-30 గంటల వరకు రామ్చంద్ర గూడెం కొంత భాగం, బంగారుగడ్డ కొంత భాగం, నల్గొండ రోడ్డులో కొంత భాగం కరెంటు 11 కేవీ ఎల్సీ తీసుకొని రోడ్ కాంట్రాక్టర్ పనులు చేసేందుకు కరెంటును బందు చేస్తున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

టీఎన్‌జీఓ ఉపాధ్యక్షుడు మౌలానా గుండెపోటుతో మృతి

- ఎమ్మెల్యే ,బీఎల్ఆర్ నేతల సంతాపం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ టీఎన్జీఓ (ఎన్ఎస్పీ)యూనిట్ ఉపాధ్యక్షులు షేక్ మౌలానా (48)శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ప్రస్తుతం ఆయన మిర్యాలగూడ నీటిపారుదలశాఖ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు.టీఎన్జీఓ ఉద్యోగుల సమస్యలపై క్రియాశీలకంగా పని చేశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన పార్థివాదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఇఇ లక్ష్మణ్, ఏఇ అహ్మదుల్లా, టీఎన్జిఓస్ నాయకులు లక్ష్మణ్ చంద్రరెడ్డి, ఎండి ముబీన్, టీ.సైదులు గంగపుత్ర, జానీపాషా, నుశ్రత్ అలీ, ఆంజనేయులు, సుప్రింటెండెంట్ వెంకటరమయ్య, అజీముద్దీన్, కౌన్సిలర్ ఇలియాజ్ లు నివాళులర్పించారు. మాగ్రిబ్ నమాజ్ అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

శ్రీ బాలాజీ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ- చిట్యాల టౌన్

తనిఖీల పేరుతో గ్యాస్ వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న శ్రీ బాలాజీ గ్యాస్ ఏజెన్సీ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో చిట్యాల మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సబ్సిడీ గ్యాస్ లు ఇస్తున్నామని చెప్తున్నా ఏజెన్సీ వాళ్ళు మాత్రం ప్రభుత్వ అధికారులకు తెలవకుండా గుండ్రాంపల్లి గ్రామంలో డప్పు చాటింపు చేసి వినియోగదారులు ఆధార్ కార్డు, రూ.230 చెల్లించి మీ ఇంటికి తనిఖీ చేయడానికి వచ్చిన వారికి ఇవ్వాలని చెబుతున్నారన్నారు. దీంతో గ్రామంలో వినియోగదారులు చాలామంది కంపెనీ ఏజెంట్లకు డబ్బులు చెల్లించారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి శ్రీ బాలాజీ ఏజెన్సీ పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా చిరుమర్తి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక మెయిన్ సెంటర్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, నాయకులు పెండెం సదానందం, సోమయాదగిరి, నోముల కేశవరాజు, ధైద పరమేశం, యానాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో శనివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల ఐలయ్య యాదవ్ ,పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మెండే సైదులు ,కోనేటి ఎల్లయ్య ,ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్

కేతపల్లి : నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పుట్టినరోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి లు పంచారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు మరం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, కొప్పుల ప్రదీప్ రెడ్డి , బొప్పని సురేష్ , మాజీ సర్పంచ్ కర్ర ప్రభాకర్ రెడ్డి ,నాయకులు వంటల చేతన్ కుమార్, నల్లపు నాగేశ్వరావు, కోట సంపత్ రావు ,దండు వెంకటేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
ఆదివారం | ఏప్రిల్ 21, 2024 | www.navatelangana.com

గురుకుల మైనార్టీ పాఠశాలలో నాన్‌మైనార్టీ సీట్లకు డ్రా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాల యందు ఐదవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకున్న నాన్ మైనారిటీ విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో అకాడమీ కోఆర్డినేటర్ సురేష్ పాఠశాల బృందం ఆధ్వర్యంలో శనివారం లక్కీ డ్రా తీశారు.ఇందులో బీసీ సీట్లకు పది మంది విద్యార్థులు ఎస్సీ సీట్లకు, ఐదుగురు ఎస్టీ సీట్లకు ముగ్గురు,ఓసీ సీట్లకు ఇద్దరు అర్హత సాధించారని తెలిపారు. కోఆర్డినేటర్ సురేష్ ప్రిన్సిపాల్ రెహానా భేగం తెలియజేశారు అర్హత సాధించిన వారు ఆసక్తి చూపెట్టకపోయినట్లయితే తదుపరి అడ్మిషన్ల కోసం ఈ 50శాతం డ్రా తీశామని తెలిపారు.



మున్సిపల్‌చైర్‌పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి నూతన మున్సిపల్‌చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన శాగంటి అనసూయ రాములును శనివారం మున్సిపల్ కేంద్రం అనంతారంలోని రైతులు, కార్యకర్తలు మున్సిపల్‌చైర్‌పర్సన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించారు. మొదటి వార్డు కౌన్సిలర్ గుగులోతు భాస్కర్‌నాయక్, రైతులు, గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- **ఓటు హక్కు భారం కాదు.. మన బాధ్యత**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్త్రీ,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఓటు అవశ్యకతపై వృద్ధులు, వికలాంగులు అలాగే ట్రాన్సజెండర్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సంఘం కల్పించిన సదుపాయాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు జిల్లాలో మొత్తం వృద్ధులు 17216 మంది ఉండగా వారిలో 85 ఏండ్లు పైబడిన వారు 6425 మంది , ట్రాన్స్‌జెండర్స్ 55, అంగవైకల్యం ఉన్నవారు13421 ఉన్నారన్నారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో గుర్తించిన కేంద్రాల్లో ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా 729 వీల్‌చైర్, ఆటో సదుపాయం, వాలంటరీలను ఏర్పాటు చేస్తామన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులు 96 శాతం ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.వృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్స్‌లకు ఓటు అవశ్యకతపై స్వీప్ కార్యక్రమాలు సంబంధిత శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.పోలింగ్ రోజున 85 పైబడిన అలాగే మంచానికే పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్‌ల 729 ప్రాంతాల్లో సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ వికలాంగులకు, వయోవృద్ధులకు, ట్రాన్స్‌జెండర్స్ కోసం వారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈసీఐ నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి సూచనలను సరించి అన్ని ఏర్పాటు చేశామన్నారు.వయోవృద్ధులు హమీద్‌ఖాన్, విద్యాసాగర్, లక్ష్మయ్య, సోమయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కవృద్ధుడు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక వెసులుబాటు హర్షణీయమన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో హోమ్ ఓటింగ్, కల్పించిన సదుపాయాలు అభినదనీయమని హర్షం వ్యక్తం చేశారు.వికలాంగులు నయీమ్, కె.సైదులు, లింగయ్య, చింత సతీష్,మదనాచారి,జహీర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈసీఐ నిబంధనల మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు సంతృప్తిని ఇచ్చాయన్నారు.హోమ్ ఓటింగ్ 96 శాతం వికలాంగులు సద్వినియోగం చేసుకున్నారని, ఈ సారి కూడా అదేవిదంగా సదుపాయాలు కల్పించడంతో నూరు శాతం ఓటింగ్ జరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ట్రాన్స్‌జెండర్స్ శ్రీలేఖ, రవలి, సాక్షి అలాగే చందిని మాట్లాడుతూ సమాజంలో తమపై వివక్ష చూపకుండా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కల్పించిన సదుపాయాలతో నేరుగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటున్నామన్నారు.ఇటీవల కలెక్టర్ ఐడీకార్డులు అందచేసారని ఈ సందర్భగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బీడబ్ల్యూఓ వెంకటరమణ, సీడీపీఓలు కిరణ్మయి, శ్రీవాణి, శ్రీజ, రూపా, సాయిగీత,సూపర్‌వైజర్లు జగతి కళాశాల ప్రిన్సిపాల్ మెగోమి, వికలాంగ విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తీసుకురావాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని నశీంపేట, ఆత్మకూర్, నెమ్మికల్, పాతసూర్యాపేట, ఏనుబాముల గ్రామాలలోని వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను మండల ప్రత్యేకఅధికారి కె.నాగేశ్వర శర్మ, రెవెన్యూ డివిజనల్ అధికారి వేణుమాధవరావు తనిఖీ చేశారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలుకేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.వ్యవసాయ విస్తరణఅధికారి సర్టిఫై చేసిన 17శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య, తహసీల్దార్ వినోద్‌కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి శైలజ, శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

'ఉపాధికూలీలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చూడాలని పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు ఆరోగ్య శాఖ సరఫరా చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను పంపిణీ చేసి మాట్లాడారు.ఎండ తీవ్రత లేని సమయంలో పనులు చేసుకోవాలన్నారు.తగిన జాగ్రత్తలతో వడదెబ్బ తగులకుండా పనులు పూర్తి చేయాలన్నారు.నీళ్లు ఎక్కువగా తాగాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.ఓఆర్ఎస్ ద్రావణం తరుచుగా తీసుకోవాలన్నారు.ఉపాధి హామీ కూలీలకు టెంట్ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భూతం భిక్షం,ఉపాధికూలీలు పాల్గొన్నారు.

కోదాడ వాసి నాగేశ్వర్‌రావుకు డాక్టరేట్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణవాసి జిల్లపల్లి నాగేశ్వర్‌రావుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశామని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. నాగేశ్వరరావు ఓయూలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఇన్ఫర్మటిక్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆయన డాక్టరేట్ సాధించాలనే ఉన్నత ఆశయంతో పీహెచ్‌డీలో ప్రవేశం పొంది ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ వీబీ.నర్సింహ పర్యవేక్షణలో ఇంప్లిమెంటేషన్ ఆఫ్ డీప్ లేర్నిగ్ అండ్ కంప్రెషన్ టెక్నిక్స్ ఆన్ హెల్త్‌కేర్ సిస్టం ఫర్ ఇంప్రూవ్డ్ డేటా స్టోరేజ్ ఎఫీసైన్సీ అనే అంశంపై పరిశోధన చేశారు.ఆ పరిశోధనకు యూనివర్సిటీ అధికారులు పీహెచ్డీ డాక్టరేట్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లితండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు రుణపడి ఉంటానన్నారు.తన తండ్రి జిల్లేపల్లి ప్రసాద్‌కు ఈ అవార్డు అంకితం చేస్తున్నానని తెలిపారు. కాగా అవార్డు గ్రహీతను కుటుంబసభ్యులు, బంధువులు ఏబీఎస్ గాంధీ, జిల్లపల్లి బ్రహ్మం, కండక్టర్ రామనాథం,డీలర్ శ్రీను, నాగార్జున, సుందర్‌రావు, గుండెపంగు నాగరాజు,జిల్లపల్లి మాధవరావు, పిడపర్తి బాబు, పిడమర్తి బొబ్బులు కుడుముల శ్రీను అభినందించారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించండి

నవతెలంగాణ-సూర్యాపేట



నల్లగొండ ఎంపీగా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనని గెలిపించాలని రిటైర్డ్ ఐఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ కోరారు.శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఎన్నికల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.బాబాసాహెబ్ అంబేద్కర్ లిఖిత పూర్వకమైన రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారన్నారు.మన రాజ్యాంగానికి ఐక్యరాజ్యసమితి కూడా గుర్తింపు ఇచ్చిందన్నారు.1952 నుంచి మనకు పార్లమెంట్‌లో ఎన్నికలు జరుగుతున్నాయని, ఇప్పుడు 18వ పార్లమెంట్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానని,స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానన్నారు.కానీ రాజకీయ పార్టీలు మాత్రం డబ్బున్న వాళ్లకు మాత్రమే టికెట్లు ఇస్తున్నారని విమర్శించారు.ఈ రోజుల్లో మనం ఓటేస్తున్నామంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ వల్లనే అని పేర్కొన్నారు. కానీ ఆ ఓటును నేటి రోజుల్లో సారాయికి, మందుకు అమ్ముకొని బానిసలుగా బతుకుతున్నామని, ప్రజాస్వామ్యం కొన్ని కుటుంబాల చేతిలో బందీ అయిందన్నారు.నేటి రోజుల్లో ప్రజాస్వామ్యాన్ని మార్చాలంటే అది ఒక ఓటరుతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి.నాగయ్య,చోల్లేటి రాజేశ్వరి,మునగాల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో శనివారం నల్లగొండ పార్లమెంట్ హుజూర్‌నగర్ సెగ్మెంట్‌లో ఎన్నికల ఏర్పాట్ల గురించికలెక్టర్ వెంకట్రావు,ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించారు.వివిధ రకాల టీం అధికారులను సమీక్ష చేశారని,ఎన్నికల విధులు పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెక్ పోస్టులలో నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ సమస్యాత్మకమైన పోలింగ్‌కేంద్రాలలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు.మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలన్నారు.సెక్టార్ అధికారులు హోమ్ ఓటింగ్ సరిగ్గా జరిగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, వివిధ మండలాల ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



ఆరోగ్యసిబ్బంది ప్రజలకు ఉచిత సేవలందించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈ వేసవిలో ఆరోగ్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ఉచిత సేవలు అందించాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. శనివారం తిరుమలగిరి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జిల్లా వైద్య అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్స్, రికార్డ్స్ పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ ఈ వేసవిలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఉచిత సేవలు అందించాలని, ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ డిపో ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ప్రభుత్వాస్పత్రులలో సహజ కాన్పులు చేయించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాహితీ, డాక్టర్ పెండం వెంకటరమణ, డాక్టర్ గాజుల చంద్రశేఖర్, డాక్టర్ మల్లెలవందన, ఎస్ వీరయ్య యపడమాజిస్ట్ సతీష్, డీపీఓ కిరణ్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, పల్లె దవాఖాన డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

రైతులకు ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో ఇబ్బందుల్లేకుండా చూడాలని జిల్లాజాయింట్ కలెక్టర్ బీసీలత అన్నారు.శనివారం ఆమె అర్వపల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.ఏఈఓ, ఏపీఎంలతో మాట్లాడుతూ కొనుగోలుకేంద్రాల్లో నిర్వహణ జరుగుతున్న పుస్తకాల్లో తేమశాతం చూడడం, పేర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. రైతులతో మాట్లాడుతూ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మల్లేశం, ఏఈవో శోభారాణి,ఆర్ఐ నాగయ్య, సంఘబంధం నిర్వాహకురాలు కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

నల్లగొండ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-చింతలపాలెం

బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని నక్కాగూడెం గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన ఎద్దుల పందాలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ స్థానంలో అత్యధికంగా మెజార్టీతో గెలుస్తున్నామన్నారు.రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు బీఆర్ఎస్ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల తరువాత కాంగ్రెస్ బీజేపీలో కలిసి పోతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని, ప్రతి రైతు ఆవేదన బీఆర్ఎస్ పార్టీకి తెలుసన్నారు.బీఆర్ఎస్ అంటేనే రైతు పక్షపాతని, కేసీఆర్ రైతులకు అండగా వుండి, రైతుబంధు, రుణమాఫీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారనిన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకటొరెడ్డి, వైస్ఎంపీపీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి

- **భారీనీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

నవతెలంగాణ-మఠంపల్లి

హుజుర్‌నగర్‌లో నేడు జరగబోయే కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేసాన్ని జయప్రదం చేయాలని భారీ నీటిపారుదల శాఖ,పౌరసపరాల శాఖ మంత్రి నాలమాద కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు.మఠంపల్లిలో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.ఎంపీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ తూడుచుకు పెట్టుకు పోతుందన్నారు.ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు.ఈసమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, సీనియర్ నాయకుడు సాములశివారెడ్డి, వంటిపులి శ్రీనివాస్, ఎంఎం.యాదవ్, రమిసెట్టి అప్పారావు, మాలోత్‌భీముడు, ధీరావత్ నవీన్‌నాయక్, సక్కు నాయక్, కరీం, లక్ష్మీ, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



23న జహంగీర్ పర్యటనను విజయవంతం చేయండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్‌రావు**

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 23వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్, తుంగతుర్తి,మద్దిరాల మండలాలలో జరుగు సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ పర్యటనను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్‌ని ప్రజలందరూ ఆదరించి ఓట్లు వేయాలన్నారు.నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు.ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్‌లో వేస్తామని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. రైతాంగానికి తీవ్ర నష్టం చేసే విధంగా తెచ్చిన వ్యవసాయ చట్టాలపై మరో స్వతంత్ర పోరాటం చేయడంతో వాటిని రద్దు చేసిందన్నారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,కోట గోపి,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, కందాల శంకర్‌రెడ్డి, బూర శ్రీనివాస్,పులుసు సత్యం, మద్దిరాల మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అంతరాయానికి సహకరించండి

నవతెలంగాణ-చిలుకూరు

విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని విద్యుత్ ఏఈ సైదులు కోరారు.శనివారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈనెల 21వ తేదీన 11కేవీవైర్లు లాగుట, కొన్ని చోట్ల చెట్ల కొమ్మలు నరికివేసే పని ఉన్నందున ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు చిలుకూరు మండల టౌన్, కొండాపురం, చెన్నారిగూడెం,సీతారాంతండా గ్రామాలకు అంతరాయం ఉంటుందని, ప్రజలు తమ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అస్తవ్యస్తంగా గుంజలూర్ అంగన్‌వాడీ కేంద్రం-1

- **తూతూమంత్రంగా విధులు నిర్వర్తిస్తున్న టీచర్**
- **గ్రామంలో బాల్యవివాహాలకు మద్దతిస్తున్నారన్న ఆరోపణలు**
- **పౌష్టికాహారాన్ని ఇంటికి తీసుకెళ్తున్న పిల్లలు,గర్భిణులు**
- **తనిఖీలు మరిచిన అధికారులు**

నవతెలంగాణ-చివ్వెంల



మండలపరిధిలోని గుంజలూర్‌లోని అంగన్‌వాడీ-1 కేంద్రం అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది.చిన్న పిల్లలు ఉండే బడిలో ఎటుచూసినా అస్తవ్యస్తమే.పిల్లలను తీసుకువచ్చే దగ్గర నుండి వారిని ఇంటికి పంపించేంతవరకు అందులో పని చేసే ఆయా మాత్రమే అన్ని చూసుకుంటుంది. కానీ మేడం అదే గ్రామంలో ఉంటూ విధులకు వెళ్ళడానికి మాత్రం ఏదో తూతూమంత్రంగా రోజులు అలా వెళ్లి ఇలా చూసుకుని వచ్చేస్తుందని, గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన వీరు మాత్రం బాల్య వివాహాలకు మద్దతిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికంగా ఉండేందుకు పలు రకాల పౌష్టికాహారాలతో పాటు బియ్యం, పాల ప్యాకెట్లు, కోడిగుడ్లను సైతం అందిస్తుంది.వీటిలో గ్రామంలో ఉన్న కొందరు చిన్నారులకు,గర్భిణులకు అడపదడప పంపిణీ చేసి మిగతావి పంతులమ్మ ఇంటికి తీసుకెళ్తుందన్న విమర్శలు వినవస్తున్నాయి.గత ప్రభుత్వంలో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో వీరిది ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం అప్పటి ప్రభుత్వం లేకున్నా అక్రమాలు నేటికీ కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా కార్యాలయానికి పరిమితమయ్యారని ఆరోపణ కూడా వినవస్తుంది.ఇప్పటికైనా ఐసీడీఎస్ అధికారులు స్పందించి ఈ అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు, గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పూర్తి విచారణ చేపడతాం- సూపర్వైజర్ శ్రీదేవి

లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు ఇంతవరకు అందలేదు.ఎవరైనా ఫిర్యాదుచేస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం.

టీమ్స్‌కు నిఘా మరింత పెంచాలి

- **వ్యయ ఖర్చుల లెక్కలు పక్కాగా ఉండాలి**
- **అన్ని చెక్‌పోస్టుల్లో గట్టినిఘా ఉంచాలి**
- **నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కల్యాణ్‌కుమార్ దాస్**

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వ్యయ పరిశీలన, ఖర్చులు పక్కాగా ఉండాలని13- నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కల్యాణ్‌కుమార్‌దాస్ సూచించారు. సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గపరిధిలోని హుజూర్‌నగర్, కోదాడ అలాగే సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ, జీఎస్‌టీ, సహాయ వ్యయ పరిశీలకులతో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్‌పీ.రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్ బీఎస్.లతతో కలిసి మాట్లాడారు.ఎన్నికలలో అకౌంటింగ్ విధానం, సీజర్, జీఎస్‌టీ అలాగే ఎక్సైజ్ కేసులు ఎక్కువగా నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్‌లలో నియమించిన బృందాలు నిరంతరం నిఘా పెంచి ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలని సూచించారు.పెయిడ్ ఐటమ్స్ , సోషల్ మీడియా ఐటమ్స్ రేట్ కార్డు ప్రకారం ఖర్చు వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలన్నారు.అలాగే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. లేని యెడల ఖర్చు వ్యయాన్ని జమ చేయాలని సూచించారు.కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో 13-నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో హుజూర్‌నగర్ సెగ్మెంట్‌లో 7 మండలాలు, రెండు మున్సిపాలిటీలు, కోదాడ సెగ్మెంట్ పరిధిలో 6 మండలాలు, ఒక మున్సిపాలిటీ అలాగే సూర్యాపేట సెగ్మెంట్ లో 4 మండలాలు, ఒక మున్సిపాలిటీ ఉందని మొత్తం 21ఎంసీసీ బృందాలు పనిచేస్తున్నామని తెలిపారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్ లలో 875 పోలింగ్ కేంద్రాల పరిధిలో 7,39,757 మంది ఓటర్లు ఉన్నారన్నారు.86 మంది సెక్టార్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని, 78 రూట్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సీవిజిల్‌లో 19 దరఖాస్తులు అందగా 6 డ్రాప్ అవ్వగా 13 పరిష్కరించబడలేదన్నారు.గ్రీవెన్స్ ద్వారా 179 కేసులకు గాను 157 ఇప్పటికే పరిష్కరించామని,మిగిలిన 22 కేసులుకు సంబంధించిన బాధితులు ఆధారాలు చూపితే అందజేస్తామన్నారు.ఐటీ పరిధిలో 2 కేసులు ఉన్నాయని వివరించారు.మూడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో నియమించిన బృందాలు నిరంతర తనిఖీలు చేపట్టి నగదు, బంగారం, ఇతర వస్తువులు సీజ్ చేస్తున్నట్టు వివరించారు.ఎస్పీ రాహుల్‌హెగ్డే వివిధ టీమ్స్ ద్వారా మూడు సెగ్మెంట్‌లలో రూ. 4.60 కోట్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 7 చెక్ పోస్టుల పరిధిలో ఉన్నాయని అలాగే,78 రూట్స్‌గా విభజించి గట్టి నిఘా పెంచామని తెలిపారు.114 క్రిటికల్ ప్రాంతాలలో 160 పోలింగ్ కేంద్రాల్లో గట్టినిఘా పెంచామని వివరించారు. కేంద్ర బలగాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. తదుపరి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, డిజిటల్ బ్యాంకింగ్ ట్రాన్సక్షన్స్ సెంటర్, ఎలక్షన్ ఇంటిగ్రెటెడ్ కంట్రోల్ రూమ్ లను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్ కుమార్, సీఈఓ అప్పారావు, డీఆర్డీఓ మధుసూదన్ రాజు, ఎల్‌డీఎం బాపూజీ, ఎంసీసీ నోడల్ ఆఫీసర్ సతీష్ కుమార్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ పద్మ, ఆర్డీఓలు సూర్యనారాయణ, శ్రీనివాసులు, వేణుమాధవ్ పాల్గొన్నారు.



మిస్టరీగానే వడ్డె ఎల్లయ్య అదృశ్యం

- **పలు హత్య కేసులతో సంబంధం**
- **జగ్గయ్యపేటలో కిడ్నాప్ కేసు నమోదు**

నవతెలంగాణ-సూర్యాపేట



బ్లాక్ కాంగ్రెస్ సూర్యాపేట మండల అధ్యక్షుడు వడ్డే ఎల్లయ్య అదృశ్యం కావడం మిస్టరీగా మారింది.గురువారం మధ్యాహ్నం నుంచి ఎల్లయ్య ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.సూర్యాపేట మండలంలోని ఎల్కారం గ్రామానికి చెందిన వడ్డే ఎల్లయ్య పలు హత్య కేసుల్లో నిందితుడిగా వున్నాడు.ఈ క్రమంలో ఎల్లయ్యను శత్రువులెవరైనా కిడ్నాప్ చేసి ఉంటారా.. లేదా హత్య చేసి ఉంటారా.. అని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లయ్య సోదరుడు సతీశ్ ఫిర్యాదు మేరకు జగ్గయ్యపేట పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన అపర్ణ జగ్గయ్యపేటకు చెందిన శ్రీనివాస్ నుంచి రావాల్సిన రూ.20 లక్షలు ఇప్పించాలని ఎల్లయ్యను సంప్రదించింది.ఈ నేపథ్యంలో ఎల్లయ్య నెల రోజుల నుంచి ఇరువర్గాల మధ్య పంచాయితీ గురించి చర్చలు జరిపాడు.కాగా అపర్ణ గురువారం సూర్యాపేటకు వచ్చి ఎల్లయ్యను జగ్గయ్యపేటకు వెల్దామని చెప్పింది. ఎల్లయ్య తనకు తెలిసిన వారి కారు తీసుకొని ఆమెతో పాటు బయలుదేరాడు.కాగా మార్గమధ్యలో కోదాడలో ఉన్న తన స్నేహితుడైన అంజయ్యను కారులో తోడుగా తీసుకెళ్లాడు. జగ్గయ్యపేటకు చేరుకున్న తర్వాత శ్రీనివాస్ అపర్ణ, అంజయ్యను బస్టాండు వద్ద ఉండాలని చెప్పి డబ్బులు ఇస్తానని ఎల్లయ్యను అదే కారులో వెంట తీసుకెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత అపర్ణ అక్కడే ఉన్న బస్టాండ్‌లో వాష్‌రూమ్‌కు వెళ్లి వస్తానని అంజయ్యతో చెప్పి వెళ్లింది. ఎంత సేపు వేచి చూసినా వెళ్లిన వారు తిరిగి రాకపోవడంతో అంజయ్యకు అనుమానం వచ్చింది.ఎల్లయ్యకు పలుమార్లు ఫోను చేయగా అతని ఫోను స్విచ్ఛాఫ్‌గా వచ్చింది.వెంటనే శ్రీనివాస్, అపర్ణలకు ఫోను చేయగా వారి నెంబర్లు కూడా స్విచ్ఛాఫ్‌గా రావడంతో వెంటనే అంజయ్య ఎల్లయ్య కుటుంబసభ్యులకు సమాచారం అందించాడు.పథకం ప్రకారమే ఎల్లయ్యను పంచాయితీ పేరుతో జగ్గయ్యపేటకు తీసుకెళ్లి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండేండ్ల కింద బాలెంల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఒంటెద్దు వెంకన్న హత్య కేసులో ఎల్లయ్య ప్రధాన నిందితుడు.ఈ కేసులో బెయిలుపై బయటకు వచ్చిన తర్వాత పోలీసులు పీడీయాక్ట్ నమోదు చేసి మరోసారి జైలుకు తరలించారు.ఎనిమిది నెలల అనంతరం కోర్టు జోక్యంతో ఎల్లయ్య ఏడాది క్రితమే విడుదలయ్యాడు.కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎల్లయ్య తిరిగి రాజకీయంగా యాక్టివ్‌గా మారి పలు సెటిల్మెంట్లు చేస్తున్నాడు.మూడు రోజులు గడిచినా ఎల్లయ్య ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.దీంతో జిల్లాలో కిడ్నాప్ కలకలం రేపుతోంది.కాగా ఎల్లయ్య ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు స్థానిక పొలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో జిల్లా యువజన ,క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మే 1 నుండి 31 వ తేదీ వరకు 12 నుండి 14 సంవత్సరాల వయస్సు కలిగిన బాలబాలికలకు వివిధ క్రీడల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు సీనియర్ క్రీడాకారులు , జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన ,క్రీడల అధికారి కె. ధనుంజయ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రగతికి సంబంధించిన ధ్రువపత్రముల కాపీలను కూడా దరఖాస్తు వెంట జత పర్చాలని పేర్కొన్నారు. శిక్షణ శిబిరము నిర్వహించిన వారికి గౌరవ వేతనం ఇవ్వనున్నట్టు తెలిపారు. క్రీడా వివరాలు, మొబైల్ నెంబర్ తో కూడిన దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులు జిల్లా యువజన , క్రీడల కార్యాలయం రూమ్ నెంబర్ S4, 2nd ఫ్లోర్, న్యూ కలెక్టర్ బిల్డింగ్, రాయగిరి, ఈ నెల 23 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8309992451 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)రూరల్



మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన తుంగ యాదగిరి మరణించాడు. వారి కుమారుడు తుంగ నరేష్ చదువుకున్న 2007-2008 పదోవ తరగతి స్నేహితులు రూ.11వేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టసుఖాలలో స్నేహితులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మహేష్, నగేష్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

పులిగిల్ల నుండి ప్రచారం ప్రారంభించడం సంతోషంగా ఉంది

- సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్
- సీపీఐ(ఎం) ప్రచారం షురూ
- రూ.10వేల విరాళం అందజేసిన వరికుప్పల యాదయ్య

నవతెలంగాణ-వలిగొండరూరల్

పులిగిల్ల గ్రామంతో 35 ఏండ్లుగా అనుబంధం ఉందని ,మొట్టమొదటి ప్రచారం సాయుధ పోరాట చరిత్ర కలిగిన పులిగిల్ల నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో జహంగీర్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో, పూలమాలలతో జహంగీర్‌కు స్వాగతం పలికారు. ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఓటు అభ్యర్థించే క్రమంలో ఓ కార్యకర్త ఇంటికి వెళ్లిన జహంగీర్‌కు సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడుగా ఉన్న వరికుప్పల యాదయ్య-యాదమ్మ దంపతులు ప్రచార ఖర్చుల నిమిత్తం రూ.10వేలు విరాళంగా అందజేశారు. ప్రజల కోసం పోరాడే నాయకుడు గెలవడం ప్రజలకు ఎంతో అవసరమని ఈసారి మా ఓటు మీకే అంటూ అనేకమంది వారికి హామీని ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో జహంగీర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అభ్యర్థులుగా ముందుకు వస్తున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల చరిత్ర ఏమిటో ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలన్నారు. ప్రజల కోసం ఎలాంటి వ్యాపారాలు, వ్యాపకాలు లేకుండా పోరాడుతున్న నాలాంటి వ్యక్తికి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఈ గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గత ఎన్నో సంవత్సరాలుగా ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారని, కమ్యూనిస్టులకు



ఓటు వేస్తే ప్రజల కోసం పనిచేసే సేవకున్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మిగతా మూడు పార్టీల అభ్యర్థులు ఏనాడు ప్రజల కోసం పోరాడిన చరిత్ర లేదని వాళ్లకున్న వ్యాపారాలను మరింత పెంచుకోవడం తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరగదని అందుకే నిజాయితీగా ప్రజా పోరాటాలు చేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించే బునాది గాని కాలువ ప్రారంభించి 20 ఏండ్లు గడుస్తున్నా పాలకుల నిర్లక్ష్యం మూలంగా నేటికీ పూర్తి



చేయలేకపోయారని విమర్శించారు. సీపీఐ(ఎం) ఈ ఎన్నికల్లో ఎంపీగా గెలిస్తే బునాది గాని కాలువను పూర్తి చేయడమే కాకుండా ఆ కాలువ ద్వారా గోదావరి జలాలను ఈ ప్రాంత రైతాంగానికి అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, నారి ఐలయ్య, జగదీష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆవనగంటి వెంకటేశం, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్,సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి,కందడి సత్తిరెడ్డి, శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, స్థానిక పార్టీ నాయకులు దొడ్డి బిక్షపతి,వరికుప్పల యాదయ్య, వడ్డేమాన్ వెంకటయ్య, బుగ్గ ఐలయ్య, వేముల చంద్రయ్య, వరికుప్పల శంకరయ్య,వేముల ఆనంద్, దొడ్డి యాదగిరి, వేముల అమరేందర్, బొడ్డు రాములు, వేముల ముత్తయ్య, వడ్డెమని మధు, వనం యాదయ్య, మారబోయిన ముత్యాలు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, వరికుప్పల సతీష్, కొమ్మిడి క్రిష్టా రెడ్డి, వరికుప్పల శ్రీశైలం, వేముల రాంబాబు, సందేల శ్రీకాంత్, వేముల జ్యోతిబస్,దయ్యాల నర్సింహ, వరికుప్పల యాదమ్మ,వేముల రమణమ్మ,మౌనిక,వడ్డెమని ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు ఏలే క్రిష్ణ, దుబ్బ లింగం, శాఖ కార్యదర్శి పల్సం లింగం, మాజీ ఎంపీటీసీ భూమి మాధవి, సీనియర్ నాయకులు పల్సం బాలయ్య, గోలనుకొండోజు స్వామి, బత్తుల నరసింహ, పెద్ద బోయిన కాంతయ్య, బత్తిని అంజమ్మ, పెద్ద బోయిన నరసింహ, బత్తుల పురుషోత్తం, బొడ్డు శంకర్, పెద్ద బోయిన శివశంకర్, పెద్ద బోయిన భీమరాజు, కోరబోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో...
మరీనా గ్యాంగ్

- మెడలో బంగారు ఆభరణాలే వీరి టార్గెట్
- వివరాలను వెల్లడించిన రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాలో మహిళల మెడలో ఉన్న బంగారు ఆభరణాలే టార్గెట్‌గా చేసుకొని వరుస చైన్స్ నాకు దొంగతనాలకు పాల్పడుతున్న మరీనా గ్యాంగ్ ను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి జోన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ గ్యాంగ్ చేసిన పలు నేరాలకు సంబంధించిన వివరాలను రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి శనివారం భువనగిరిలోని పోలీస్ హెడ్ క్వార్టర్లో మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని రోజులుగా యాదాద్రి భువనగిరి జోన్ పరిధిలో పలు మండలాల్లో గుర్తు తెలియని ముఠా ఆరుబయట నిద్రించే మహిళలే టార్గెట్ గా వారి మెడలో నుంచి చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్నారు. దీంతో సీపీ తరుణ్ జోషి పర్యవేక్షణలో యాదాద్రి జోన్ డీసీపీ ఆధ్వర్యంలో జోన్ వ్యాప్తంగా పోలీసులు నిఘానుపెంచారు. ఈ క్రమంలో ఆలేరు మండలం జీడికల్ క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్ రావు ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తుండగా ఒక ముఠా దోపిడికి పాల్పడే క్రమంలో వారికి అదుపులోకి తీసుకొని విచారించారు.

విచారణలో తేలిన గగ్గురుపొడిచే విషయాలు.....

పోలీసుల విచారణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పొట్టేటి మరియా దాస్, ఆయన తమ్ముడు పొట్టెటి శంతయ్యలు 16 సంవత్సరాల క్రితం అక్కడి నుంచి వలస వచ్చి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలో భార్య పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. ఈ క్రమంలో మరియా దాస్ కు మోత్కురు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కర్నె లక్ష్మీ అనే వివాహితురాలితో నాలుగు సంవత్సరాల క్రితం పరిచయమైంది. ఈ క్రమంలో లక్ష్మీ భర్త చనిపోగా అప్పటి నుంచి వీరు సహజీవనం చేస్తున్నారు. అయితే మరియా దాసుకు రెండు కుటుంబాలను పోషించడం కష్టంగా మారడంతో దొంగతనాలకు అలవాటుపడ్డాడు. భువనగిరి పట్టణ పీఎస్ పరిధిలో దొంగతనానికి పాల్పడి 14 గొర్రెలను దొంగిలించాడు. ఆ తర్వాత 2023లో ఒంటరిగానే తుర్కపల్లి, భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడ్డారు.

ఒంటరి నుంచి ముఠాగా మారి...

ఇలా ఒంటరిగా దొంగతనాలకు పాల్పడుతూ తర్వాత లక్ష్మీ తమ్ముడు శాంతయ్య మోట కొండూరు మండలం అమ్మనబోలుకు చెందిన లక్ష్మీకి సోదరుడి వరుస అయ్యే బాణాల రాజేష్ లు కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఇక ఈ ముఠా 2023 నుంచి జిల్లాలోని ఆత్మకూర్, ఆలేరు, మోత్కూరు, యాదగిరిగుట్ట, భువనగిరి రూరల్, మోటకొండూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడ్డారు.

మొదట రెక్కి చేసి..

ప్రధానంగా ఈ ముఠా ఆరు బయట నిద్రించే మహిళల మెడలో బంగారు ఆభరణాలే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు తమ మంగళ సూత్రాన్ని బంగారు చైన్ తో ధరించినప్పుడు మాత్రమే నిందితుడు మరియాదాసు అపహరిస్తాడు. దాంతో పాటు ఆ మహిళల మెడలో ఇతరత్రా బంగారు ఆభరణాలు ఉంటే వాటిని కూడా అదును చూసి అపహరిస్తాడు. ముందుగా నిందితులు దొంగతనానికి పాల్పడాలనుకునే ప్రదేశానికి వెళ్లి అక్కడ ప్రజలు రాత్రి సమయంలో భోజనం చేసి పడుకునే క్రమంలో రెక్కి నిర్వహిస్తారు.ఆ ఇల్లు గ్రామంలో చివరగా ఉండే ఇళ్లగాని, ఒంటరిగా ఉండే ఇండ్లను టార్గెట్ చేసుకుంటారు. ఆ ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి దొంగతనం చేసిన తర్వాత ఎక్కడి నుంచి పారిపోవచ్చు, ఎక్కడి నుంచి త్వరగా బయటపడవచ్చని విషయాలను పూర్తిగా పరిశీలిస్తారు. మొదట మరియాదాసు దొంగతనానికి పాల్పడటానికి వెళ్లిన తర్వాత మిగతా ముగ్గురు నిందితులు ఆ ఇంటి పరిసర ప్రాంతాల్లోఉంటూ పరిశీలిస్తుంటారు.

మరియాదాసు దొంగతనం చేసి బయటికి రాగానే లక్ష్మీని వెంటపెట్టుకొని పోలీసులకు అనుమానం రాకుండా అక్కడి నుంచి పారిపోతాడు. ఇలా దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుల నుంచి 41 తులాల బంగారం, రెండు కిలోల వెండి, ఒక ద్విచక్ర వాహనం, దోపిడీ ఉపయోగించిన పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను సీపీ అభినందించి రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, యాదాద్రి ఏసీపీ రమేష్ కుమార్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్ రావు, తుర్కపల్లి ఎస్సై తక్యోద్దీన్, ఆలేరు ఎస్సై వెంకట శ్రీను, సిబ్బంది శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, గిరి, రవి నాయక్, మల్లిక, హరీష్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న హాస్టల్ కిరాణా వస్తువులు పట్టివేత

- అధికారుల సమక్షంలోనే సిబ్బంది తరలింపు నిర్వాహకం
- తిరిగి హాస్టల్ లోకి కిరాణావస్తువులను చేర్చిన నాయకులు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి ఓ విద్యార్థి మరణించిన సంఘటన పై పూర్తి విచారణ జరగక ముందే సిబ్బంది హాస్టల్ నుండి మిగిలి ఉన్న కిరాణా వస్తువులను ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు ఆటోను అడ్డగించి నిలిపివేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. హాస్టల్ లో కలుషిత ఆహారం తీసుకొని కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురై, ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి సిహెచ్. ప్రశాంత్ మృతి చెందిన విషయం తెలిసిందే. కానీ ఫుడ్ పాయిజన్ కు కారణమైన కిరాణా వస్తువులను ఆటో నెంబర్ TS 27/ T 2170 ఆటోలో శనివారం మధ్యాహ్నం అక్రమంగా తరలిస్తుండగా జిల్లా బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు బుగ్గ రమేష్ లు ఆటోను అడ్డగించి, ఆటోలోని కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్ లోకి పంపించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ మాట్లడుతూ గురుకుల పాఠశాలల కో-ఆర్డినేటర్ రజని మేడం, రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి జైపాల్ రెడ్డి లు హాస్టల్ తనిఖీ చేస్తున్న సమయంలోనే హాస్టల్ సిబ్బంది అక్రమంగా కిరాణా వస్తువులను ఆటోలో తరలించే ప్రయత్నం చేసారనిఆరోపించారు. ఆటోను ఆపి డ్రైవర్ ను అడుగుతున్న సమయంలో హాస్టల్ సిబ్బంది ధనుంజయ్ వచ్చి ఆర్డీవో అనుమతి తో పంపిస్తున్నామని చెప్పగా ఆర్డీవోకు ఫోన్ చేయగా తనకు సంబంధం లేదని చెప్పాడని వెంకటేష్ తెలిపారు. ఆటోను స్వాధీనం చేసుకుని పంచనామా చేయాలని పట్టణ ఎస్సై అరుణ్ కుమార్ కు ఫోన్‌లో ఫిర్యాదు చేయగా, మాకు సంబంధం లేదని, కిరాణా వస్తువుల శాంపిల్స్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ద్వారా గతంలోనే సేకరించినట్లు ఎస్సై అన్నట్లు వెంకటేష్ తెలిపారు. గురుకుల పాఠశాల రీజనల్ కో- ఆర్డినేటర్ రజని మేడంకు ఫోన్ చేయగా ఆమె స్పందించక పోవడంతో ఆ కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్‌లోకి పంపించామని తెలిపారు. గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే కిరాణా వస్తువులలో నాణ్యత లోపించినట్లు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కిరాణా వస్తువులను సరఫరా చేసే కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ లో జరిగిన సంఘటన పై పూర్తి స్థాయిలో విచారణ ముగిసేవరకు ఎలాంటి కిరాణా వస్తువులను హాస్టల్ నుండి తరలించరాదని డిమాండ్ చేశారు. ఆహార భద్రతా అధికారులు శాంపిల్స్ సేకరించి, ల్యాబ్ కు పంపించాలని కోరారు. ప్రశాంత్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్ పర్యటనను విజయవంతం చేయండి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఈ నెల 21వ తేదీన పోచంపల్లి మండలంలో జరిగే సీపీఐ)ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పగిళ్లా లింగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్‌ని ప్రజలందరూ ఆదరించి ఓట్లు వేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్‌లో వేస్తామని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పార్లమెంటులో ప్రస్తావించే నాయకుడు జహంగీర్ అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే జహంగీర్‌ని పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు. మండలంలోని కనుముక్కులా గ్రామంలో ఉదయం 7 గంటలకి సాయంత్రం 6 గంటలకి పిల్లాయిపల్లి గ్రామంలో జరిగే జహంగీర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.



ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి చదవు దోహదం

- రిటైర్డ్ కలెక్టర్ లక్ష్మీకాంతం

నవతెలంగాణ-చౌటుప్పల్

మన జీవితంలో చదువు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఎంతో దోహదపడుతుందని రిటైర్డ్ కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలోని యుకేజీ నుండి ఒకటో తరగతికి వెళ్తున్న విద్యార్థులకు ఎస్.ఎం.రెడ్డి గార్డెన్స్ లో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. యుకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువును లక్ష్యంగా పెట్టుకొని చేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల, ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మెన్ కేవీబీ.కృష్ణారావు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయకమిటీ చైర్మెన్ బొబ్బిళ్ల మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సావిత్రమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన మహమ్మదాబాద్ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సావిత్రమ్మ మాజీ మంత్రి, గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శనివారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ అనారోగ్యంతో ఆ కాలంలో మృతి చెందాడం బాధాకరమన్నారు. ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్,తెలంగాణ బిక్షం, కుటుంబ సభ్యులు మల్లెపల్లి నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గురుకులం సీట్లు సంపాదించిన సంస్థాన్ విద్యార్థులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

గురుకుల ప్రవేశ పరీక్షల్లో సంస్థాన్ విద్యార్థులు సీట్లను సాధించారు. మండలంలోని జనగాం ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎం.జస్వంత్ (సర్వేల్), ఎస్.సమంత,ఎం.మీనా,కే.స్పందన (మునుగోడు), మంచాల సిరివెన్నెల (తూఫ్రాన్ పేట) గురుకులంలో సీటు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల పధ్రానో పాధ్యాయులు పి.శేఖర్, ఉపాధ్యాయులు ఆర్.గోవర్ధన్ రెడ్డి, కే.ఉమాశ్రీ, ఎం. సంధ్యారాణి విద్యార్థులను అభినందించారు. ప్రైవేటు పాఠశాలకు చెందిన ఇద్దరు గిరిజన విద్యార్థులు వాంకుటోత్ గణేష్, వాంకుటోతు వికాస్ సర్వేలు గురుకులంలో సీట్లు సంపాదించినట్లు ఆ పాఠశాల స్పాండెంట్ రాములు తెలిపారు. .చాటిన ఫలక్ నామ విద్యార్థులు: మండల కేంద్రానికి చెందిన వివిధ పాఠశాలలో చదువుతున్న ఫలక్ నామ కాలనీ చెందిన ఆరుగురు విద్యార్థులు తమ సత్తా చాటారు. ఎస్.కె అఫియా(చౌటుప్పల్), చిలువేరు



సిరివెన్నెల(తుఫాన్ పేట),చెలివేరు వరుణ్,బోల్ల సాయి రక్షిత్, చిలువేరు నిహాల్ (సర్వేలు), చిలువేరు యాదర్శి సింహ(మునుగోడు) గురుకులంలో సీట్లు సాధించారు.విద్యార్థుల ను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.

చామలను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. శనివారం చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ పట్టణంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. అందులో భాగంగా చిరు వ్యాపారులను ఆటో కార్మికులను ఓట్లు అభ్యర్థించారు అంతకుముందు గుండ్లపల్లి లోని దుర్గమ్మ ఆలయం లో పూజలు నిర్వహించి నూతన ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీర శ్రీశైలం ,నీలం పద్మ ,ముక్కెర్ల మల్లేశం ,బంధారపు బిక్షపతి ,శివరాత్రి దానయ్య ,ముక్కెర్ల వెంకటేష్ ,పన్నీర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరికలు

బొమ్మలరామా రం మండలం మైలారం,గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్లో చేరారు.కాంగ్రెస్లో చేరిన వారిలో మైలారం తాజా మాజీ సర్పంచ్ వడ్లకొండ ఆనంద్ ,మాదిరెడ్డి రామిరెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ ఏనుగు రవీందర్ రెడ్డి ,సుదర్శన్ గౌడ్ ,జగదీష్ గౌడ్ బండ కొత్తపెల్లి నుండి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల యాకన్న ,తాటిపాముల సోమాచారి ,కొడారి అంజనేయులు తదితరులు పార్టీలో చేరగా వారికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అర్హులకు రేషన్ కార్డులివ్వాలి

నవతెలంగాణ- ఆలేరుటౌను

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఎంపిక చేసి రేషన్ కార్డులు పంపిణీ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆ పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ సభ్యుల సమావేశం నిర్వహించారు. పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు వాటర్ అందుబాటులో ఉండాలని కోరారు. పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసు రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు తెడ్డు అంజనేయులు, యాదపాక కిష్టయ్య ,అభి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంటును అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి : చామల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంటు స్థానాన్ని, అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానని, ఆశీర్వదించి ఓటు వేయండని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన పనిచేస్తుందని చెప్పారు. వెనుకబడిన భువనగిరి పార్లమెంటు పరిధిలో యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందిస్తానన్నారు. తాగు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, ఎంపీపీ గంధమల్ల అశోక్, ఆలేర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం ఎ ఎజాజ్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు-జనగాం ఉపేందర్ రెడ్డి



కౌన్సిలర్లు శమంతక, శ్రీనివాస్, నీలం వెంకటస్వామి పద్మ, ఆకవరం మోహన్ రావు, సందుల సురేష్, వార్డు కౌన్సిలర్ జి శమంతా రెడ్డి, ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, ఉట్కూరు సురేష్, శివశంకర్, వెంకటేష్, ఉట్కూరు అంజయ్య మురళి, చెక్క శ్రావణ్, అజయ్, పరే రమేష్, జహంగీర్, రాజు, నరేష్, క్రాంతి, కుల సందీప్, ప్రకాష్ రెడ్డి ముదిగొండ శ్రీకాంత్, గారు,బిజన భాస్కర్, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, తాళ్లపల్లి మహేష్,కాసుల భాస్కర్ , శ్రీనివాస్ ,తుంగకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవ తెలంగాణ -ఆలేరుటౌను

మండల కేంద్రంలో శనివారం ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కి గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోరుతూ అసెంబ్లీలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు చింతకింది శివ, కిరణ్,ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్,కోశాధికారి మిట్ట రంగయ్య, రాష్ట్ర ఈసీ మెంబర్ చింతకింది మురహరి, జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది వెంకటయ్య, చంద్రశేఖర్,అంకం రాజయ్య, ప్రసాద్, కృష్ణమూర్తి, గుజ్జ నాగరాజు,దాసి మల్లేష్, లింగం, వేణు, పవన్, బిక్షపతి,రాజయ్య, పురుషోత్తం,వెంకటేష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్



భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆ పార్టీ మున్సిపాలిటీ, మండలకార్యదర్శులు బండారు నర్సింహా, గంగదేవి సైదులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడి పదేళ్ల పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపడ్తామని, బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షల చొప్పున వేస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అనేక హామీలు ఇచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నందిపాటి మనోహర్, కొమ్ము శ్రీను, అమరావతి, నాగసులోచన, సుమతి, కేవీ.రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్రీను, మురళి, రాధాకృష్ణ, గుమ్మడి బిక్షం పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఏప్రిల్ 21 . 2024 | www.navatelangana.com

హెరిటేజ్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-భువనగిరి



మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో హెరిటేజ్ పాల సేకరణ కేంద్రంలో పాలను ఉత్పత్తి చేసే రైతు సుబ్బురు ఆంజనేయులు ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ మృతి చెందారు. ఆ పాడి రైతు పాల సేకరణ కేంద్రం లోని హెరిటేజ్ డైరీలో సభ్యుడై ఉన్నందున రైతు ప్రమాద బీమా కింద నామినిగా ఉన్న అతని భార్య సుబ్బూరి కళ్యాణి కి రూ. 2,02500 చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హెరిటేజ్ డెయిరీ జోనల్ హెడ్ సత్యనారాయణ మాట్లాడుతూ పాడి రైతులకు అవగాహనా సదస్సు కల్పించి పాడి పశువులలో మెలకువల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డెయిరీ రిజినల్ హెడ్ నర్సింగ్ రావు, భువనగిరి పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ ఎలిమినేటి కిరణ్ , వెటర్నరీ అసిస్టెంట్ బాలరాజు ,రామకృష్ణాపురం హెరిటేజ్ పాల సేకరణ కేంద్ర అధికారి చింతల ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం గుండెపోటుతో మృతి చెందిన దేవర శ్రీశైలం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు గుండగోని రామచంద్రు, శ్రీశైలం కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరంఅన్నెపువాడలో ఇటీవల అనారోగ్యం కారణంతో మృతి చెందిన అన్నెపు ఎల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్,నాయకులు కారుపోతుల వెంకట్,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు అన్నెపు పద్మ,బద్దం నాగార్జున్ రెడ్డి,సత్యనారాయణ చారి,బందెల రవి,ఎలకాని సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్‌ల భయంతో...స్పీడ్ పెంచిన కాంగ్రెస్

నవతెలంగాణ-భువనగిరి



నామినేషన్ సందర్భంగా పెద్ద ఎత్తున భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ శుక్రవారం నామినేషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ బీవీ రాఘవులు తో పాటు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, రంగారెడ్డి, మల్లు లక్ష్మి, డిజె నర్సింగరావు లుహాజరయ్యారు. బీవీ రాఘవులు బీజేపీ మతోన్మాదాన్ని తీవ్రంగా విమర్శించారు. అదే తరహాలో రేవంత్ రెడ్డి పై కర్రు కాల్చి వాత పెట్టే విధంగా సామెతలతో చురకలు అంటించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రేవంత్ రెడ్డి సోయి మరిచి మాట్లాడవద్దని హితవు పలికారు. కేరళ ముఖ్యమంత్రి ని విమర్శించడానికి సమయం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిజెపిపై బాణం ఎక్కుపెట్టే ధైర్యం లేకుండా పోయిందన్నారు. కలిసి వస్తామని అవినీతి, మతోన్మాద రాజకీయాలను అడ్డుకుందామని దీనికోసం బేషరతుగా ఇండియా కూటమికి మద్దతిస్తున్నామని సూచించారు.

లోకసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ స్పీడ్ పెంచింది.

సీపీఐ(ఎం) నామినేషన్ సందర్భంగా కేంద్ర పొలిటి బ్యూరో సభ్యులు రాఘవులు తీవ్ర విమర్శలు చేయడంతో ఈ నేపథ్యంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బకెట్ ప్రచారానికి షెడ్యూల్ ఖరారైంది. ఈ నేపథ్యంలో.. నేడు జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమాలో పాల్గొనాలని ముందుగా అనుకున్న ఆదివారం కాబట్టి సెలవు కావడంతో కేవలం ర్యాలీ, కార్నల్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. సాయంత్రం 5గంటలకు సీఎం జిల్లా కేంద్రమైన భువనగిరికి చేరుకోనున్నారు. వినాయచౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. హైద్రాబాద్ చౌరస్తా నుంచి సాయిబాబా గుడి వరకు వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. రాష్ట్రానికి సీఎం అయిన తర్వాత రేవంత్ జిల్లాకు రావడం రెండవ సారి భువనగిరికి రావడం ఇదే తొలిసారి. దీంతో స్థానిక నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఏప్రిల్ 19 నుంచి మే 11 వరకు 17 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో 50 సభలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్లాన్ చేసుకున్నారు. ఇప్పటికేమహబూబ్ నగర్, మేదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నవిషయం తెలిసిందే.

ఏర్పాట్లు పరిశీలించిన సీపీ, అభ్యర్థి చామల

సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో భద్రత దృష్ట్య ఏర్పాట్లను కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌పార్టీ శ్రేణులతో చర్చించారు. ముందుగా హైద్రాబాద్ చౌరస్తా వద్ద కార్నల్ మీటింగ్ పెట్టాలని చెప్పిన స్థలం సరిపోకపోవడంతో వినాయచౌరస్తా వరకు మార్చినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. హెలిక్యాఫ్టర్‌లో వస్తే పెద్ద చెరువు వద్ద ఉన్న హెలిప్యాడ్‌లో దిగుతారని, రోడ్డు మార్గంలో వస్తే పెద్ద చెరువు నుంచి టాప్‌లెస్ బస్సుపై అభివాధం చేస్తూహైద్రాబాద్ చౌరస్తా, జగదేవ్‌పూర్ చౌరస్తా మీదుగా వినాయచౌరస్తాకు చేరుకుటారని రాచకొండ సీపీ తరుణ్‌జోషికి తెలిపారు. అక్కడ కార్నల్ మీటింగ్ నిర్వహించి అనంతన సాయిబాబా గుడి వరకు ర్యాలీ నిర్వహిస్తారని అక్కడి నుంచి వెళ్తారని తెలిపారు. భద్రత దృష్ట్యా ఒకే రోడ్డును అనుమతి ఇస్తామని డివైడర్ మధ్యన భారీ గేట్లు వేస్తాని సీపీ తెలిపారు. ప్రజలు ఒకే సారి రావడం జరుగుతుందని అందుకనుగుణంగా సహకరించి భద్రత కట్టుదిట్టంగా నిర్వహిస్తామని అభ్యర్థికి తెలిపారు. ఇబ్రహిపట్నం, బీబీనగర్, పోచంపల్లి నుంచి వచ్చే వరకు డాల్ఫిన్ హోటల్‌వద్ద అపివేయడం జరుగుతుందని ఆలేరు, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి వచ్చే రాయిగిరి వరకు మాత్రమే వాహనాలు అనుమతి ఇస్తామని అక్కడి నుంచి పట్టణంలోకి రావచ్చని తెలిపారు. సాయిబాబా గుడి వరకు ర్యాలీ సమయం 7 గంటలలోపు అయితే హన్మాన్‌వాడ మీదుగా హైవేపై నుంచి హెలిప్యాడ్ వద్ద వచ్చి హెలిక్యాప్టర్ ద్వారా తిరిగి వెళ్లనున్నారు.

సైబర్‌నేరాల నివారణకు కృషి చేయాలి

- సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రస్తుత సమాజంలో సాంకేతికత పెరిగి అదే స్థాయిలో అంతర్జాల ఆర్థిక మోసాలు పెరిగినాయని వాటి నివారణకు డిపార్ట్మెంట్ కృషి చేయాలని జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు శనివారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో సైబర్ మోసాల నివారణపై పోలీసు సిబ్బందికి నిర్వహించిన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మధ్యమాలకు బలమైన పాస్‌వర్డ్ పెట్టుకోవాలన్నారు. పుట్టిన తేదీలు, ఫోన్ నెంబర్ లాంటి పెట్టుకోవడం వల్ల మన ఫేసుబుక్ లాంటి అకౌంట్స్ సైబర్ మోసగాళ్ళు హ్యాక్ చేస్తు న్నారని తెలిపారు. అలాగే మొబైల్ నందు యాప్స్‌ను డౌన్లోడ్ చేసే క్రమంలో ఫోన్ అనుమతలు ఇవ్వడం వల్ల కూడా సైబర్ మోసాలకు గురౌతామని పేర్కొన్నారు.అనంతరం సైబర్‌నేరాల తీరుపై జిల్లా పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ఎస్సై అన్వర్, కళాబృందం సభ్యులు, ఆర్మ్డ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ పార్లమెంట్ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నాం

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం



నల్లగొండ పార్లమెంట్‌ను అత్యధిక మెజార్టీతో గెలవబో తున్నామనీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన నల్లగొండ పార్లమెంట్ ఎన్నిక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ స్థానంలో అత్యధికంగా మెజార్టీతో గెలుస్తున్నామని, రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుందన్నారు. బీజేపీని నమ్మే వాళ్ళు లేరని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు తాను అండగా ఉంటానని తెలిపారు. మండలాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత నాదని, తాగునీటి సమస్య రాకుండా లిఫ్ట్ నడిపే బాధ్యత తీసుకొని ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నానని, తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డిఇంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించండి

- మాజీప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎం



బడుగు,బలహీన వర్గాల బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి క్యామ మల్లేష్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీఎన్నికలప్రచార ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బూడిద బిక్షమయ్య గౌడ్ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలతో కలిసి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదు అని, పది సంవత్సరాల్లో రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ తమకు ఓట్లు వేసి గెలిపించినట్లయితే ప్రజలందరికీ అందుబాటులో ఉండి కాపలాదారునిగా సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్‌గొంగిడి మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర సుదగాని హరిశంకర్ గౌడ్ , మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ,ఎంపీటీసీ యాస కవిత ,మండల నాయకులు బాషబోయిన ఉప్పలయ్య, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపాక ప్రభుత్వ పాఠశాల నుంచి 23 మంది విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టీజీ సెట్ గురుకులం 2024 ఫలితాల్లో మండలంలోని పుట్టపాక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక మంది ఎంపికయ్యారు. ఆ పాఠశాలలో 4వ తరగతిలో 38 మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థులు సర్వేల్, చౌటుప్పల్, మునుగోడు, తుఫాన్ పేట ,తుంగతుర్తి, మోటకొండూరు,ఆలేరు గురుకులాల్లో సీట్లు సాధించారు. ఎలాంటి కోచింగ్ లేకుండా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృషితోనే ప్రతి సంవత్సరం గురుకుల పరీక్షల్లో పుట్టపాక విద్యార్థులు సత్తా చాటుతున్నారు. పుట్టపాక సీపీఐ(ఎం)కు చెందినఎంపీటీసీ మర్రి వసంత నర్సిరెడ్డి పాఠశాలలో విద్యా వాలంటరీ నియమించి ఎంపిటిసికి వచ్చే రూ.5 వేల వేతనం ప్రతినెల విద్యా వాలంటీర్ కు అందిస్తున్నారు. గురుకులాల్లో సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఎంపిటిసి మర్రి వసంత నర్సిరెడ్డి కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, హేమలత, పద్మావతి, సంతోష్ కుమారి, సునీత, రజిని పాల్గొన్నారు.

ఒక్క ఓటు భవిష్యత్ మార్చేస్తుంది

- స్వీప్ నోడల్ ఆఫీసర్ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రతిఒక్కరూ ఓటును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్టపర్చాలని, ఒక్క ఓటు నేతల భవిష్యత్‌నే మార్చేస్తుందని స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఎన్. ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. ఎస్వీఈఈపీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యోదయ పాఠశాలలో జరిగిన క్రమబద్ధమైన ఓటర్స్ విద్యా మహిళా సభ్యులు అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో మిర్యాలగూడ పట్టణంలో 7 ప్రాంతాలలో మిర్యాలగూడ పట్టణం 75వ పోలింగ్‌కేంద్రంలో పోలింగ్‌శాతం 39.49శాతం ఓట్లు పోలు జిల్లాలోని అతి తక్కువ ఓటింగ్ నమోదైన 7 ప్రాంతాలలో మిర్యాలగూడ పట్టణంలోని 75వ పోలింగ్‌స్టేషన్ ఉందన్నారు.అక్కడ ఓటింగ్ శాతం పెంచేందుకు ఇక్కడ స్వీప్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని చెప్పారు. ఒక్క ఓటుతో చాలామంది ఓడిపోయిన సంఘటనను చాలా ఉన్నాయన్నారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ పట్టణంలో 75వ పోలింగ్‌స్టేషన్‌లో అతి తక్కువ ఓటింగ్ నమోదైనందున ఎస్వీఈఈఎ (స్వీప్)డీఆర్డీఏ ఏపీఎం దివ్య అరుణ్‌కుమార్ అవగాహనా సదస్సును ఏర్పాటు చేశామన్నారు.85 ఏండ్ల వృద్ధులకు హోమ్ ఓటింగ్‌కు అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని తెలిపారు. ఈ సదస్సులో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డీఎల్‌పీఓ రాఘవరావు డీఆర్‌డీఏ ఏడీపీఎం అరుణ్ కుమార్,మెప్మా సీఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ,ఓటర్లు రిసోర్స్ పర్సన్స్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

రైస్‌మిల్లుల్లో అక్రమాలు

- కొరడా ఝులిపించిన అధికారులు
- రైస్‌మిల్లర్ల చేతివాటం
- సీఎంఆర్ బియ్యంలో భారీ స్కాం
- సీఎంఆర్ ఇవ్వని రైస్‌మిల్లులయాజమాన్యాలపై కేసు నమోదు

నవతెలంగాణ-తిరుమలగిరి



అక్రమాలకు పాల్పడిన పలు రైస్ మిల్లులపై అధికారులు కొరడా ఝుళిపించారు.ఏకకాలం తనిఖీలు నిర్వహించి రికార్డుల్లో తప్పులు ఉన్నట్లు గుర్తించారు. ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్మడం ఎఫ్‌సీఐకి సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా తాత్సారం చేయడంపై చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు తాజాగా తిరుమలగిరి మండలంలోని సంతోష్ రైస్ ఇండస్ట్రీస్ మరియు నాగారం మండలంలోని రఘురాం ఇండస్ట్రీస్‌లో చాలా అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.

రైస్ మిల్లర్ల చేతివాటం... సీఎంఆర్ బియ్యంలో భారీ స్కాం

కస్టమ్ మిల్లింగ్ రైస్ కోసం ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని పలువురు మిల్లర్లు పక్కదారి పట్టిస్తున్నారు. మిల్లర్లు క్వింటా ధాన్యానికి 67 కిలోల బియ్యం కస్టం మిల్లింగ్ రైస్‌చొప్పున భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తిరిగి ఇవ్వాలి.కానీ కొందరు నేరుగా వడ్లనే అమ్మేసుకుంటూ మరికొందరు బియ్యంగా మార్చి పక్కదారి పట్టిస్తున్నారు.

సీఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లులపై కేసు నమోదు

తిరుమలగిరి మండలంలోని సంతోష్ రైస్ ఇండస్ట్రీస్,నాగారం మండలంలోని రఘురాం ఇండస్ట్రీస్ యజమానులైన ఇమ్మడి సోమనర్సయ్య, అంజయ్య, సోమయ్యలపై సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ, నాగారం ఎస్సై పి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈనెల 16వ తేదీన అదనపు కలెక్టర్, ఆర్డీఓ, సివిల్ సప్లై అధికారులు సంతోష్ రైస్ ఇండస్ట్రీలో తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ ఇవ్వని మిల్లులపై దాడులు నిర్వహించి వివరాలు సేకరించారు.సంతోష్ రైస్‌మిల్ నుంచి 9.31 కోట్ల రూపాయలకు సంబంధించిన 41,365 మెట్రిక్ టన్నుల ధాన్యం, పెండింగ్‌లో ఉన్నట్టుగా తేల్చారు. ఈ ఘటనపై సివిల్ సప్లై అధికారులు మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు, మిల్లు యజమానుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. అదేవిధంగా నాగారం మండలంలోని ప్రగతినగర్‌లో ఉన్న రఘురాం రైస్ ఇండస్ట్రీస్‌కు 2022 - 2023 యాసంగి సీజన్, 2023- 2024 వానకాలం సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 35001 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లుకు సరఫరా చేశారు.వాటి విలువ 7.71 కోట్లుగా సివిల్ సప్లై అధికారులు తేల్చారు.ఆ ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ ఇవ్వకపోవడంతో ఎఫ్‌సీఐ నిబంధనల ప్రకారం మిల్లు యాజమాన్యంపై సివిల్ సప్లై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.ఈ మేరకు మిల్లు యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు నాగారం ఎస్సై పి.వెంకట్‌రెడ్డి తెలిపారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చిన బీజేపీ

- సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు ఓటేయండి

నవతెలంగాణ-భువనగిరిటౌన్



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులకు నష్టం తెచ్చే చట్టాలు అమలు చేస్తూ,ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్లకు అమ్ముతోందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు మాధవి, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో రాంనగర్, సీతానగర్ ప్రాంతాలలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను విచ్చలవిడిగా పెంచుతూ భారాలతో పేదల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. మతోన్మాద బీజేపీ, అవకాశవాది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉండే కమ్యూనిస్టు అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, దండుగిరి, చింతల శివ,దండు అశోక్ ,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దేశానికి అవసరం

ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



బీజేపీ పదేళ్ల పాలనలో దేశ ప్రజల మధ్య అన్ని వైశ్యామ్యాలు సృష్టించి పెట్టారని, ప్రస్తుతం దేశానికి కాంగ్రెస్ పార్టీ అవసరమని కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాయకుడంటే ముచ్చట చెప్పడం కాదని అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీది, కేసీఆర్ ది ఒడిసిపోయిన కథ అని, వారు ఎన్ని పొలం బాటలు చేసినా, ఎలాంటి కార్యక్రమాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దూలం వెంకట నారాయణ, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పున్న జగన్మోహన్, నార్ మార్క్స్ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, జింకల ప్రభాకర్, మందడి రవీందర్ రెడ్డి, పూస బాలకిషన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రేహాన్, మాధురి జ్యోతి రామచంద్రరావు, నాయకులు ఎండి అక్రమ్, జేల్లా వెంకటేష్, నరసింహారెడ్డి, గోదాస్ పృథ్వీరాజ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదే శోభారాణి, ఎడ్ల సురేందర్ రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న యువత, విద్యార్థులు, చదువుకున్న వారు తప్పనిసరిగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ, కామినేని మెడికల్ కళాశాల సంయుక్తంగా శనివారం స్థానిక కామినేని మెడికల్ కాలేజీ సెమినార్ హాల్లో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో లోకసభ ఎన్నికలు ప్రారంభమయ్యాయని, ఇప్పటికే మొదటి దశ ఎన్నికలు జరిగాయని వివరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటర్లు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని సూచించారు. జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుషార్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని చెప్పారు. నాయకులు అందరు ప్రజలకు సేవకులని చెప్పారు. ఎన్నికలలో వున్న కలుపును మహిళలు తమ ఓటు తో ఏరిపారేయాలని సూచించారు. కామినేని ఆసుపత్రి సూపరిన్డెంట్ కల్నల్ డా. ఎడ్విన్ లూథర్ మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు పై అవగహన పెంచుకొని పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, కామినేని మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.రంగారావు, పీఆర్వో కిరణ్, సందీప్,అజ్మాత్,ఎండీ.సాదత్అలి, కామినేని మెడికల్ కాలేజీ సిబ్బంది, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చంద్రబాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరిటౌన్

టీడీపీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు శనివారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మదినాని పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఒగు బీరప్ప, టీఎన్ఎస్ఎఫ్ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు ఆరేపల్లి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి సైదులు ,ఇనబోయిన కనకరాజు , ఉడత నరసింహ పాల్గొన్నారు.

మూడవరోజు ఐదుగురు నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ధీరావత్ గోపి నాయక్ తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి హనుమంతు కె.జెండగేకు అందజేశారు.బహుజన్ రిపబ్లిక్ సోషలిస్ట్ పార్టీ అభ్యర్థిగా కదిరె కిరణ్ కుమార్ తన నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా ఊదరి మల్లేష్ రెండు సెట్ల నామినేషన్ వేశారు. బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా పెంట రమేష్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి కొంగరి స్వామి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల పర్వంలో స్వతంత్ర అభ్యర్థుల జోరు భువనగిరి పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థుల పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. గుర్తింపు లేని పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేస్తూ అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నారు. ప్రధాన పార్టీలే కొందరిని నామినేషన్ వేసే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. వారి పేరు మీద వాహనాలు. ఇతర ఏజెంట్ సౌకర్యాలు పొందడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. స్వతంత్ర అభ్యర్థులు రెండు మూడు సెట్లు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.

అనసూయకు నివాళులర్పించిన బిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌను



నిజామాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కీ గౌడ్ తల్లి అనసూయ ఇటీవల మరణించగా , ఆలేరు మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ , శనివారం మధుయాష్కి కుటుంబ సభ్యులను , హైదరాబాదులోని వారి నివాసం వద్ద పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి బదిలీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ రెండో అదనపు జిల్లా ఇన్‌చార్జి న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి అమరావతిని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టుకు బదిలీ చేస్తూ హైకోర్టు రిజిస్ట్రర్ జనరల్ తిరుమలదేవి ఉత్తర్వులు జారీ చేశారు భద్రాద్రి కొత్తగూడెంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీమతి శ్యామ్ శ్రీని సూర్యాపేట జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తిగా హుజూర్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి అదనపు న్యాయమూర్తిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అత్యవసర మోటర్ల పనితీరును పరిశీలించిన జలమండలి ఎండీ

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



హైదరాబాద్ జంట నగరాలకు,నల్లగొండ జిల్లాకు వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా మండలంలోని పుట్టంగండి వద్ద సాగర్ జలాశయంలో హైదరాబాద్ జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అత్యవసర మోటార్ల పనితీరును శనివారం జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి ఎస్ఈ దశరథరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఏఎమ్మార్పీ ప్రాజెక్టు నుండి కోదండపురం నీటిశుద్ధి కేంద్రం ద్వారా మిషన్ భగీరథకు, జంట నగరాలకు 270 ఎంజీడీల నీటిని నిత్యం సరఫరా చేస్తుంటారు. వేసవి దృష్ట్యా సాగర్ నీటిమట్టం డెడ్ స్టోరేజీ (510 అడుగుల దిగువ)కి పడిపోవడంతో జలమండలి అధికారులు పుట్టంగండి దగ్గర 15 రోజుల కిందటి నుంచి సాగర్ జలాశయం జీరో పాయింట్ వద్ద యుద్ధప్రాతిపదికన అత్యవసర మోటార్లపనులను ప్రారంభించారు.120 క్యూసెక్కుల సామర్థ్యం కలిగినవి 5, 60 క్యూసెక్కుల సామర్థ్యం కలిగినవి 5 మొత్తం పది మోటార్లతో 900 క్యూసెక్కుల నీటిని అప్రోచ్ కెనాల్ ద్వారా పంప్ హౌస్‌కు పంపించి పుట్టంగండి ఎత్తిపోతల బ్యాలెన్సింగ్ జలాశయంలోకి పంపింగ్ చేసి అక్కడినుండి గ్రావిటీ ద్వారా ఏఎమ్మార్పీ కాల్వ ద్వారా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ జలాశయంలోకి నీటి సరపరా అవుతుంది.కోదండపురం నీటి శుద్ధి కేంద్రానికి పంపిస్తారు.శనివారం సాయంత్రానికి దాదాపు. 10 మోటార్లను ప్రయోగాత్మకంగా పరిశీలించి 900 క్యూసెక్కుల నీటిని అప్రోచ్ కెనాల్ ద్వారా పంప్ హౌస్ లోకి నీటిని తరలిస్తున్నట్టు,త్వరలోనే మిగిలిన పనులు పూర్తిచేసి పూర్తిస్థాయిలో సరపరా చేస్తామని జలమండలి డీజీఎం. వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

వైన్‌షాప్ ముందు మందుబాబుల ఆందోళన

నవతెలంగాణ-చింతలపాలెం

వైన్‌షాప్ ముందు మందుబాబులు ఆందోళన చేసిన సంఘటనా మండలకేంద్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రంలో రెండు వైన్‌షాపులు ఉన్నాయి.ఆ రెండు మందు షాపులు సిండికేట్ అయి బీర్లు, ఫుల్‌బాటిల్స్ బ్లాక్‌లో అమ్ముకుంటున్నారంటూ మందుబాబులంతా కలిసి శుక్రవారం రాత్రి ఆందోళన చేశారు.వైన్‌షాపుల్లో కేవలం బడ్వైసర్ బీర్లు మాత్రమే అమ్ముతున్నారని, మిగతా బీర్లు మొత్తం బ్లాక్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రెండు వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని మద్యంప్రియులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఏప్రిల్ 21. 2024 | www.navatelangana.com

యువత న్యాయవ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలి

- జస్టిస్ కందుల రామనర్సయ్య

నవతెలంగాణ-బీబీనగర్



నేటి యువత దేశ భవిష్యత్తును కాంక్షిస్తూ న్యాయ వ్యవస్థ, శాసన, కార్య నిర్వహణ, పట్ల అవగాహన కలిగి ఉండాలని లోక్ అదాలత్ జస్టిస్ కందుల రామ్ నరసయ్య అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీదేవి గూడం గ్రామ పరిధిలో గల డిఫెన్స్ అకాడమీ గురుకుల డిగ్రీ కాలేజీ లోఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా రాజ్యాంగబద్ధంగా యువత ఎదగాలని ఆ దిశలో ఆలోచన చేస్తూ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి పలు అంశాల పైన అవగాహన కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగ శర్మ, కేఆర్ జస్టిస్ ఫోరం కన్వీనర్ మైలారం సత్యం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ స్రవంతి, లెక్చరర్ ప్రతిభ, కళాశాల సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టిన రోజున వేడుకలను చౌటుప్పల్ మండలకేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎమ్‌డి.హన్నూబాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు నర్సింహా, నల్ల పర్వతాలుయాదవ్, ఎడ్ల రాంరెడ్డి, మారగోని అశోక్‌గౌడ్, తడక కోటేశ్వర్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎస్‌డి.వహీద్, ముత్యాల పాపిరెడ్డి, వర్కాల వెంకటేశం, సుంకరి జంగయ్యగౌడ్, నూనె వెంకటేశం, సిలివేరు రాజు, ఇమ్రాన్, బోదుల గణేశ్, దీపక్, లింగస్వామి, భూపాల్ పాల్గొన్నారు.



జోష్ పెంచిన సీపీఐ(ఎం)

- పూర్తయిన నామినేషన్
- ప్రకటించిన ప్రచారషెడ్యూల్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ(ఎం) మరింత జోష్ పెంచింది. రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలు ఉన్నప్పటికీ 16వచోట్ల ఇండియా కూటంలోని కాంగ్రెస్ కు మద్దతిస్తుంది. రాజకీయంగా పోరాట చరిత్ర, ఓటు బ్యాంకు కలిగిన భువనగిరి పార్లమెంట్ స్థానం లో మాత్రం స్నేహ పూర్వకంగా పోటీ చేస్తుంది.అభ్యర్థిగా 35 ఏళ్ల నిస్వార్థంగా ప్రత్యక్షంగా ప్రజా ఉద్యమాలు చేపడుతున్న ఆ పార్టీ భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ ను ఎంపిక చేసింది.భువనగిరి పార్లమెంటు పరిధిలోని మునుగోడు, తుంగతుర్తి, జనగాం, ఇబ్రహీం పట్నం, భువనగిరి, నకిరేకల్, ఆలేరు నియోజకవర్గాల వారిగా ముఖ్య నాయకులు కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసింది. పార్టీ పిలుపుని అందుకున్న క్షేత్రస్థాయి నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమం ముమ్మరంగా చేపడు తున్నారు. ఈనెల 19న వేలాది మంది కార్యకర్తలతో భారీ ప్రదర్శన నిర్వహించి నామినేషన్ వేసింది. జహంగీర్ నామినేషన్ కు స్వచ్ఛందంగా వేలాదిమంది కార్యకర్తలతో పాటు పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య జూలకంటి రంగారెడ్డి హాజరయ్యారు. అదే ఉత్సాహంతో భువనగిరి పార్లమెంటు పరిధిలోని శాసనసభ నియోజకవర్గాల వారీగా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. మునుగోడు నియోజకవర్గం లో ఏప్రిల్ 22న,తుంగతుర్తి లో ఏప్రిల్ 23న,జనగాంలో ఏప్రిల్ 24న,ఇబ్రహీంపట్నం లో ఏప్రిల్ 25న, భువనగిరిలో ఏప్రిల్ 26న, నకిరేకల్లో ఏప్రిల్ 27న,ఆలేరు నియోజకవర్గం లో ఏప్రిల్ 28న అభ్యర్థి ఎండి జహంగీర్ ఆ పార్టీ కార్డ్ తో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేశారు. మొదటిరోజు ఏప్రిల్ 22న మునుగోడు నియోజకవర్గం లో నిర్వహించే మొదటి ప్రచార కార్యక్రమాల్లో ఉదయం ఏడు గంటలకు మునుగోడు మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య నేతలు ప్రచార కార్యక్రమం ఉ.8 గంటలకు ప్రారంభించ ఉన్నారు. 8.30 ని.బోడంగిపర్తి,9 గంటలకు తాస్కాని గూడెం,9.30 కి చండూరు,10 గం. బంగారుగడ్డ,11 గంటలకు ధోని పాముల,12. గ. లకు కొండా పురం,12. 30 గట్టుప్పల్ మండలంలోని తేరేటిపల్లి, మధ్యాహ్నం ఒంటిగంటకు గట్టుప్పల్, 1.30 గంటలకు వెల్మకన్నె, ఐదున్నర గంటలకు కొంపల్లి,6 గంటలకు కల్వకుంట్ల గ్రామాల్లో తమ ప్రచారం ముగించనున్నారు. మరుసటి రోజు తుంగతుర్తి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలుస్తుంది.

ప్రయివేట్,కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ..

వెంపటి ప్రాథమిక పాఠశాల

- 18 గురుకుల సీట్లు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన వెంపటి ప్రాథమిక పాఠశాల

నవతెలంగాణ-తుంగతుర్తి



పేరుకే ప్రభుత్వ పాఠశాల... విద్యా బోధనలోను... పాఠశాల సౌకర్యాలలోనూ కార్పొరేట్ పాఠశాలలనే తలదన్నేలా మారుమూల గ్రామీణ ప్రాంతంలో నిర్వహింపబడుతుంది వెంపటి ప్రాథమిక పాఠశాల.నేటి పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే ఉన్నత చదువులు తప్పనిసరి. దినసరి కూలీలు సైతం తమ పిల్లలను ప్రయివేట్,కార్పొరేట్ పాఠశాలలో చదివించడానికి సుముఖత చూపిస్తున్నారు.ఇలాంటి తరుణంలో ప్రయివేట్ పాఠశాలలో చదివించే ఎంతోమంది విద్యావేత్తలు,ప్రభుత్వ ఉద్యోగులు,టీచర్లు,లెక్చరర్లు సైతం తమ పిల్లలను వెంపటిప్రాథమిక పాఠశాలకు పంపడం ఆ పాఠశాలకు గల ప్రత్యేకతను తెలుపుతుంది. ఆపాఠశాల ప్రాంగణంలో అడుగుపెట్టగానే సరస్వతి దేవాలయాన్ని చూసిన విధంగా తలపిస్తుంది.పాఠశాల గోడలపై పాఠ్యపుస్తకాలలో ఉండే పద్యాలు, ఆల్ఫాబెట్,టేబుళ్లు, జాతీయ నాయకుల ఫొటోలను అందంగా తీర్చిదిద్దారు.వెంపటి ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం 350 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.విద్య బోధనలో ప్రత్యేక పద్ధతులు పాటిస్తూ శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు కవుల జీవిత చరిత్రలు చెబుతూ విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగేలా చేస్తూ విద్యా బోధన చేస్తున్నారు.అదేవిధంగా అకాడమిక్ క్యాలెండర్ లో వచ్చే ప్రతి పండుగ,ప్రతి జాతీయ నాయకుల యొక్క జీవిత చరిత్రపై అవగాహన కల్పిస్తూ,మన సంస్కృతీ సంప్రదాయాలను ఆచార వ్యవహారాలను కాపాడే విధంగా సూచనలు,సలహాలు ఇవ్వడం జరుగుతుంది.విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటలు,క్రీడలు,క్విజ్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించి,వారిలోని సృజనాత్మకతను వెలికితీయడమే ఆ పాఠశాల ఉపాధ్యాయుల యొక్క లక్ష్యం.

2024-25 విద్యా సంవత్సరానికి తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశపరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహించగా ఫలితాలు శుక్రవారం గురుకులాల సొసైటీ విడుదల చేయగా మొత్తం18 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ తెలిపారు.గతేడాది14 మంది విద్యార్థులు గురుకుల,14 మంది విద్యార్థులు ఆదర్శ పాఠశాలల్లో సీట్లు సాధించినట్లు తెలిపారు.

పాఠశాల ఉపాధ్యాయుల యొక్క ప్రత్యేకతలు

చిత్తలూరి వెంకటరామనరసమ్మ ప్రధానోపాధ్యాయురాలు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.భీవనపల్లి శ్రీనివాస్- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత. పాలకుర్తి ఎల్లయ్య- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.గుండ్ల ఆంజనేయులు- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత. మల్లెపాక రవీందర్- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత. పాలకూరి జ్యోతి- మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.

ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు
వెంపటి ప్రాథమిక పాఠశాలహెచ్ఎం- వెంకట్రామనర్సమ్మ



ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్ది బలోపేతం చేయడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు దాతలకు గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు.పర్యావరణం,పచ్చదనానికి,పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ.... శారీరక మానసిక ఆరోగ్యం పెంచేందుకు ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ..... ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగిస్తున్నాం.పాఠశాలలో విద్యార్థుల కోసం విద్యుత్ సౌకర్యం,తాగునీటి కోసం వాటర్‌ప్లాంట్, కార్పొరేట్ స్థాయిలో డెస్క్ బెంచీలు,కాంపౌండ్‌వాల్,ప్రత్యేక వంటశాల సకల వసతులతో జిల్లాలోనే ప్రత్యేక పేరు సంపాదించింది..ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య,గుండ్ల ఆంజనేయులు,మల్లెపాక రవీందర్,పాలకూరి జ్యోతి,రమాదేవి, మంజులలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అనంతరం గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందంతో కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు.

వర్షాల నుండి ధాన్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలి

మోటకొండూర్ : వచ్చే మూడు రోజులు వర్ష సూచనతో మండలంలోని వ్యవసాయ కేంద్రాలలో ధాన్యం తడవకుండా కప్పడానికి వీలుగా పట్టాలు తగినన్ని సమకూర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు హామలీల కొరతతో ధాన్యాన్ని సేకరించిన లారీలు మిల్లుల వద్ద మూడు రోజులైనా ధాన్యపు బస్తాలతో వర్షాలు కురుస్తున్న బరులుతీరి వేచి ఉన్నాయి. దీని కారణంగా ధాన్యాన్ని తరలించ డానికి లారీల కొరత ఏర్పడి ధాన్యం కొనుగోలు ఆలస్యం అవుతుంది. ఇట్టి ఇబ్బందులు రాకుండా చూడమని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన మద్దిపర్వతాలు శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బట్టు జగన్‌యాదవ్, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బట్టు శ్రీశైలం, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, బట్టు శ్రీను, కొన్రెడ్డి వెంకటయ్య, మేకల రాములు, మధు, గిరి, ఆంజనేయులు, చిన్నజంగయ్య, మద్ది రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



నేడు కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

నేడు జరిగే కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్యామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందులసామేలు పిలుపునిచ్చారు.శనివారం నియోజకవర్గకేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా పాలన కొనసాగిస్తున్నారని, భారతదేశ ఔన్నత్యాన్ని కొనసాగించడానికి జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 14 స్థానాలు గెలుపొందడం ఖాయమని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుపొందడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు.గడచిన దశాబ్దకాలంగా తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా భ్రష్టు పట్టిందని రోడ్లు దీనస్థితికి చేరుకున్నాయన్నారు.విద్య, వైద్య రంగాలు కుంటుపడ్డాయన్నారు.గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి కాంక్షతో కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో తనను 51 వేల మెజార్టీకి పైగా ఓట్లతో గెలిపించారని అందుకు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, పాలకుర్తి రాజయ్య, పచ్చిపాల వెంకన్న, కొండరాజు, పులి సత్తెమ్మ, తుంగతుర్తి పట్టణ అధ్యక్షుడు రాంబాబు, గంగరాజు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




కాంట్రాక్టర్ చేతివాటం

- శ్రమ దోపిడీకి గురైతున్న కూలీలు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని పుట్టంగండి వద్ద సాగర్ జలాశయంలో జంటనగరాలకు నీటి సరఫరాలో భాగంగా జరుగుతున్న పనులకు వచ్చిన కూలీలకు కాంట్రాక్టర్లు తక్కువ సొమ్ము ముట్టజెప్పి వారి జేబులు నింపుకుంటున్నట్లు సమాచారం. తీగ బుట్టల్లో రాళ్ళను నింపితె రూ.700 కాగా తమ అమాయకత్వాన్ని అసరా చేసుకొని రూ.300 ఇస్తున్నారని, తమకు కూలి గిట్టుబాటు కాదని చేసిన పనులకు డబ్బులు చెల్లించాలని, సదరు కాంట్రాక్టర్‌ను అడగ్గా రూ.30కి నింపాల్సిన ఇసుక బస్తాను ఐదు రూపాయల చొప్పున నింపాలని, లేనిపక్షంలో మీకు రావాల్సిన డబ్బులు కూడా చెల్లించమని బెదిరిస్తున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పనులను బహిష్కరించి తమకు రావాల్సిన డబ్బులు చెల్లించాలని ధర్నా నిర్వహించారు.



చామల గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి గెలుపు కోసం గడప గడప ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పట్టణంలో పాల్గొని కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, ఎంపిపి గంధ మల్ల అశోక్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఎంపి ఎజాజ్, కౌన్సిలర్లు శమంత, ఆకవరం మోహన్ రావు, సందుల సురేష్, ముదిగొండ శ్రీకాంత్, బిజన భాస్కర్,లోకేష్, సంపత్, మహేష్, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రూ.6 లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



టీఎస్‌యూటీఎఫ్ కార్యకర్తలకు ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ ఎఫ్‌డబ్ల్యూఎఫ్ ద్వారా సభ్యులు అనుకోని ప్రమాదానికి గురైన మరణిస్తే వారికి ఆరు లక్షల రూపాయలు ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ అందజేస్తుంది.మిర్యాలగూడ పట్టణంలోని త్రిపురారం మండలం చెన్నైపాలెం హైస్కూల్లో పనిచేస్తున్న సామ సైదులు ప్రమాదవశాత్తు గుండెపోటుతో మృతి చెందారు.వారి కుటుంబానికి అండగా టీఎస్‌యూటీఎఫ్ ఆరు లక్షల రూపాయల చెక్కును శనివారం ఎమ్మెల్సీ అలగుబెల్లి నర్సిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమల్ల వెంకటేశం, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.రాజశేఖర్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి నాగమణి, బి.శ్రీనివాసచారి,,శ్రీనివాస్‌రెడ్డి, చిన్నవెంకన్న వేదశ్రీ, పులి సత్యనారాయణ, శ్యామ్‌కుమార్, కట్ల మధుసూదన్, పాల్వాయి శ్రీనివాస్, బోజ్యానాయక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఫామ్ అందుకున్న బూర నర్సయ్యగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



భువనగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ బీఫామ్ అందుకున్నారు.శనివారం బీజేపీ కార్యాలయం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి చేతులు మీదగ బూర నర్సయ్య గౌడ్ బీఫామ్ అందుకున్నారు. బూర నర్సయ్య గౌడ్ తెలంగాణ ఉద్యమ కాలంలో డాక్టర్ జేఏసీ కన్వీనర్‌గా పనిచేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా భువనగిరి పార్లమెంటు నుండి 2014లో ఎంపీగా గెలిచారు.2018లో అదే పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతిలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. అనంతరం 2022 మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరారు.ఇప్పుడు బీజేపీనుండి మూడోసారి ఎంపీగా పోటీ చేస్తున్న బూర నర్సయ్యగౌడ్ మూడోసారి బీఫామ్ అందుకున్నారు. బూర నర్సయ్య గౌడ్ డాక్టర్‌గా గౌడ సామాజిక వర్గం ఓట్లు గెలుపు అవకాశాలు ఏ విధంగా ప్రభావితం చూపుతాయే మే 13 వరకు ఆగాల్సిందే.

మోత్కుపల్లితో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చర్చలు జరపాలి

నవతెలంగాణ-రాజాపేట

మోత్కుపల్లితో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చర్చలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 80 లక్షల జనాభా కలిగిన మాదిగలకు మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో రెండు స్థానాలు మాదిగలకు కేటాయించి సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నేత మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు శుక్రవారం ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యం క్షీణించి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మోత్కుపల్లి తో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం స్పందించి చర్చలు జరిపి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో నెలకొన్న సందిగ్ధ వాతావరణానికి తెరదించాలని కోరారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ-రాజాపేట



మండలంలో శుక్రవారం సాయంత్రం వడగండ్ల బీభత్సం రైతులను తీవ్ర నష్టానికి గురి చేస్తూ ఇబ్బందుల పాలు చేయగా శనివారం భారతీయ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో పంటల పరిశీలన చేసి రైతులను పరామర్శించారు. జాల గ్రామంలో వడగండ్ల వర్షాలకు భారీ ఈదురు గాలులకు, పంట చేతికందె సమయంలో వడ్లు నేలపాలు కాగా మామిడి తోటలలో కాయలు రాలిపోయాయి. పశువుల షెడ్లు కూలిపోయాయి. వడగండ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఫక్కీర్ రాజేందర్ రెడ్డి, రాజపేట మండల బీజేపీ అధ్యక్షుడు దాచేపల్లి రాజు, ఈ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, మాజీ అధ్యక్షుడు కాయితి బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ -మోత్కూర్



సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి. జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపాలిటీ సుందరయ్య కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడే వ్యక్తి జహంగీర్ గారిని గెలిపించుకోవడం ప్రజలకు ఎంతో అవసరమన్నారు .35 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడుతూ ప్రజలే జీవితంగా భావించారని ఈ ఎన్నికల్లో అభ్యర్థులుగా ముందుకు వస్తున్నా కాంగ్రెస్,బీ ఆర్ ఎస్ ,బీజేపీ అభ్యర్థుల యొక్క చరిత్ర ఏమిటో ప్రజలందరూ ఒక్క సారి ఆలోచించాలని అన్నారు. ప్రజల కోసం అలాంటి వ్యాపారాలు వ్యాపకాలు లేకుండా పోరాడుతున్న వ్యక్తి జహంగీర్ అని వారికి ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ , పట్టన కార్యదర్శి పురపాటి రాములు, కందుకూరు నరసింహ,మెతుకు అంజయ్య, తీగల సావిత్రి , గుండు లక్ష్మి , ఎండీ తహర, కళ్యాణి, శోభ , మంగమ్మ , స్వరూప , భిక్కయ్య , మమత , అంజమ్మ , తదితరులు పాల్గొన్నారు.

'క్యామ మల్లేష్‌కు లక్ష మెజార్టీ గెలుపు ఖాయం'

నవతెలంగాణ-రాజపేట

రానున్న పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు లక్ష మెజార్టీతో గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండల నాయకులు ,మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సైలెంట్ ఓట్లు ఎక్కువగా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. క్యామ మల్లేష్‌కు అనేక అంశాల పైన, సమస్యల పైన విషయ అవగాహన ఉన్న వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, గుంటి మధుసూదన్ రెడ్డి, ఎమ్మా భాస్కర్ ,భూపతి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మండలంలోని జలాలపురంలోని స్వామి రామనందతీర్థ గ్రామీణ సంస్థలో కేంద్ర ప్రభుత్వం దిన్ దయల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన డిడియు జీకే వై కింద ఉపాధి అదారిత పలు సాంకేతిక కోర్సులలో ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామనినిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఆర్‌టిఆర్ఐ డైరెక్టర్ లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్స్ బేసిక్ కంప్యూటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, మూడు నెలల శిక్షణకు ఇంటర్మీడియట్ , అకౌంట్స్ అసిస్టెంట్ ట్రాలీ, మూడు నెలల శిక్షణకు బీకాం, కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ మూడు నెలల శిక్షణకు ఇంటర్మీడియట్ ఆటోమొబైల్ టు వీలర్ సర్వీసింగ్ , సెల్ఫోన్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రీషన్ డొమెస్టిక్, సోలార్ సిస్టం ఇన్సులేషన్ సర్వీసింగ్ నెలల శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి ఉన్న గ్రామీణ ప్రాంత అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ ఆధార్ కార్డు రేషన్ కార్డు పాస్ ఫోటో ఎంపిక కాబడిన అభ్యర్థులు 250 రూపాయలు రీఫాండబుల్ డిపాజిట్ చెల్లించవలెను సర్టిఫికెట్లు, ఫోటోతో మే 5.న సంస్థలో అందజేయాలన్నారు. మరంతి సమాచారం కోసం 9133 908000, 913390811,994846611 1 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ అందివ్వాలి

నవతెలంగాణ-రాజపేట

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఆలేరు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందివ్వాలని అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి వేణుగోపాల్ యాదవ్ కోరారు. శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సిలువేరు బాలరాజు గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు ఇంజన్ నరేష్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్, కేదారి గౌడ్, బొద్దుల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో సీట్ సాధించిన దర్శనపు శ్రావ్య

నవతెలంగాణ-మాదుగులపల్లి

మండలంలోని మాచనపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నాల్గో తరగతి చదువుతున్న దర్శనపు శ్రావ్య తండ్రి శ్రీను ఐదవ తరగతి గురుకుల పరీక్షాఫలితాలలో డిండి గురుకుల పాఠశాలకు సెలెక్టవ్వడంతో దర్శనపు శ్రావ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అఖిలభేగం ఆధ్వర్యంలో తోటి విద్యార్థులు శాలువాతో, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రధానోపాధ్యాయురాలు అఖిలభేగం మాట్లాడుతూ మాచనపల్లి పాఠశాల నుండి ఇప్పటివరకు ఏ ఒక్కరు కూడా గురుకులకు సెలక్టు కాలేదని మొట్ట మొదటిసారిగా దర్శనపు శ్రావ్య గురుకుల సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం సీటు సాధించిన దర్శనపు శ్రావ్య స్కూల్ యాజమాన్యానికి తోటి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు ధరణి, విద్యాచరన్, శివప్రసాద్, రామ్‌చరణ్, యశస్వి, పావని, సౌమ్య రశ్మిత పాల్గొన్నారు.